# ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పిజి, ఎఐజి అనిల్ కుమార్



16లో...

కరీంనగర్ వార్త

గురువారం 10, నవంబర్ 2022 16 పేజీలు





## ప్రధాని రామగుండం పర్యటన

# ఏర్పాట్లను పరిశీలించిన కేంద్రమంత్రి

గోదావరిఖని, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోని రామగుండంలో ఈ నెల 12న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటించనున్నారు. రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)ను ప్రత్యేక్షంగా ప్రారంభించి జాతికి అంకితం చేసేందుకు ప్రధాని ఇక్కడికి రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని రామగుండం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి భగవంత్ కుబే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

హెలిప్యాడ్, బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలన

ఆర్ఎఫ్‌సిఎల్ యూనిట్‌లో సందర్శన

కలెక్టర్, అధికారులతో సమావేశం

2లో...

## కరీంనగర్‌లో ఐటి దాడుల

# కలకలం



2 లో..

**గ్రానైట్ అక్రమాలపై ఐటి, ఈడి సంయుక్త దాడులు**

**మంత్రి గంగుల ఇంటి తాళాలు పగలగొట్టి మరీ సోదాలు**

**12 గంటల పాటు కొనసాగిన సోదాలు**

**ఎటువంటి అక్రమ లావాదేవీలు జరగలేదు : మంత్రి గంగుల**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** గతంలో జరిగిన గ్రానైట్ క్వారీల అక్రమాలపై ఇన్‌కాం ట్యాక్స్ (ఐటి), ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడి) డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా దాడులు నిర్వహించడం కరీంనగర్ జిల్లాలో హట్ టాపిక్‌గా మారింది. బుధవారం ఉదయం నుండి కరీంనగర్‌లోని 9 ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటి, ఈడి అధికారులు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. కరీంనగర్ పట్టణంలోని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నివాసంతో పాటు ఆయన సోదరుల ఇండ్లలోను ఐటి, ఈడి అధికారులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు.

## ఆకు తెగులుతో

# ఆందోళన



2 లో..

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** పసుపు దిగుబడి ఈసారి భారీగానే తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. గత ఆగష్టు మాసం నుండి అక్టోబర్ వరకు మూడు మాసాలు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురవడంతో దాని ప్రభావం ఈసారి పసుపు పంట దిగుబడిపై పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షకాలం మొదటి నుండి వర్షాలు అధికంగా కురవడంతో వర్షపాతం ఈ సంవత్సరం 20శాతం అధికంగా నమోదు అయింది.

**పసుపు రైతుల పరేషాన్**

**మర్రి ఆకు తెగులు, దుంప వేరు కుళ్ళు తెగులతో పసుపు పంట దిగుబడి తగ్గే ఆవకాశం**

## తెలంగాణలో అధికారంలోకి రాబోయేదీ

# భాజాపా సర్కారే

మునుగోడులో నైతిక విజయం బిజెపిదే

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్




2 లో..

**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 2023లో అధికారంలోకి రాబోయేది భారతీయ జనతా పార్టీ సర్కారేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాతృమూర్తి ఇటీవల మరణించగా బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రతాప రామకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మునుగోడులో నైతికంగా బిజెపిదే విజయం అన్నారు.

# ప్రధాని రామగుండం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి

మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు కేంద్రం మంత్రి భగవంత్ కుబే బుధవారం ఏర్పాట్లను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ, మాజీ ఎంపీ, జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్టీపీసీ రామగుండం పిటిఎస్‌లోని హెలిప్యాడ్‌ను, పక్కనే గల మహాత్మ గాంధీ స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. తదనంతరం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ యూనిట్‌లో కేంద్ర మంత్రి సందర్శించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్, తదితర చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భగవంత్ కుబే మాట్లాడుతూ ఈ నెల 12న ప్రధాని హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానశ్రయంకు ప్రత్యేక విమానం ద్వారా చేరుకొని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఎన్టీపీసీ రామగుండంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని తెలిపారు. అనంతరం ఎరువుల కర్మాగారాన్ని చేరుకొని ప్రత్యేక్షంగా ప్రారంభించి జాతికి అంకితం



చేస్తారని తెలిపారు. తదనంతరం అక్కడి నుంచి నేరుగా ఎన్టీపీసీలోని మహాత్మ గాంధీ స్టేడియం చేరుకొని ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారని తెలిపారు. సభ అనంతరం నేరుగా కొత్తగూడెం -సత్తుపల్లి జాతీయ మార్గాలను ఆయన ప్రారంభించేందుకు వెళ్తారని తెలిపారు. ఎన్టీపీసీ, ఎఫ్‌సిఐ ప్లాంట్‌లలో భద్రత గురించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఆకు తెగులుతో ఆందోళన

మొదటి పేజీ తరువాయి...

పసుపు పంట విత్తనం దశలోనే ఆధిక వర్షాల వల్ల, వరదల వల్ల కుళ్ళిపోయి దిగుబడిపై ప్రమాదం చెబుతుందని, అలాగే ప్రస్తుతం మరి ఆకు (ఆకుపచ్చ) తెగులు వ్యాపించడంతో పంటపై ప్రభావం చూపుతుంది. నవంబర్, డిసెంబర్ మాసాలలో దుంపలు ఊరి దిగుబడి పెరుగుతుంది. కానీ మర్రి ఆకు తెగులు, దుంప వేరు కుళ్ళు తెగులతో పసుపు పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పసుపు పంట సాగు భారీగా తగ్గింది. మండలంలో ఈ సంవత్సరం 2365 ఎకరాలలో పసుపు పంట సాగు చేశారు. గత సంవత్సరం కంటే 12వందల ఎకరాల సాగు తగ్గిందని ఆధికారులు చెబుతున్నారు. వాస్తవంగా పసుపు పంటకు రైతులు నీటి తగులను అందిస్తారు కానీ ఈ సారి కురిసిన అధిక వర్షాలకు పంట మొదలు నుండి రైతులు నీటిని తీసి వేసిన పరిస్థితి నెలకొంది. దీంతో ఆధిక మొత్తంలో పసుపు పంటకు మర్రి ఆకు, దుంప కుళ్ళు తదితర తెగుళ్ళు పంటను ఎక్కువగా ఆశించాయి. దీంతో పసుపు పంట ఎండిపోయినట్లుగా తయారైంది. దీనికి మర్రి ఆకు తెగులు కారణం అని ఆధికారులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెగులు సోకడంతో ఆ ప్రభావం దిగుబడిపై చూపుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పసుపు దిగుబడి ధరణీయంగా తగ్గిపోవచ్చని నిపుణుల అంచనా, ఎకరానికి 20 క్వింటాళ్ళు మించక పోవచ్చునని ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం 15 క్వింటాళ్ళు ఉంచకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత సంవత్సరం భారీ అంచనాలతో పసుపు పంట సాగు చేస్తున్న రైతులకు దిగుబడి తగ్గే అవకాశం కనిపిస్తుంది. కనీసం మార్కెట్‌లో గిట్టుబాటు ధర అయినా సరిగా లభిస్తే బాగుంటుందని రైతులు ఆశిస్తున్నారు.

**ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు తెగుళ్ళు ఆశిస్తాయి :**
**మండల వ్యవసాయాధికారిణి దీపిక**



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పసుప పంటలు, దుంప వేళ్ళు, కుళ్ళు తెగులు, తాటాకు మచ్చ తెగులు(మర్రి ఆకు తెగులు) ఆశిస్తుంది. క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నామన్నారు. దుంప వేళ్ళు, కుళ్ళు తెగుళ్ళు జూలై నుండి నవంబర్ వరకు తీవ్రత ఆధికంగా ఉంటుంది. నివారణకు మెటలాక్సిల్, మాంకోజెట్ 1గ్రా. లేదా కార్టాన్ 2గ్రా. లేదా కాపర్‌ఆక్సో క్లోరైడ్ 3గ్రా. తెగులు సోకిన మొక్కల మొదల్లు, చుట్టూ ఉన్న మొక్కల మొదళ్ళు తుడిచేలా స్ప్రే చేయాలి. తాటాకు మచ్చ తెగులు నివారణకు థయోపాటనేట్ మిథైల్ 1గ్రా. లేదా మాంకోజెట్, కార్బాండిజిమ్ 2 గ్రా. ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

**గోపిడి లక్ష్మతిరెడ్డి, రైతు (తిమ్మాపూర్)**



పసుపు పంట ద్వారా ఆధికంగా లాభం వస్తుందని మూడు ఎకరాల్లో పసుపు పంట వస్తుందని మూడు ఎకరాల్లో పసుపు పంట సాగు చేశాను. కానీ మర్రి ఆకు తెగులు, దుంప కుళ్ళు రోగంతో ఈ సంవత్సరం దిగుబడి సగానికి పడిపోతుందని, నివారణ కోసం ఆధికారుల సూచన మేరకు తగు చర్యలు తీసుకున్నామని, మర్రి ఆకు తెగులు సోకిన కాడలను గుర్తించి వాటిని కాల్చి వేశామని అయినా అంగతగా ఫలితం లేదని ఆదిక వర్షాలతో ఆపార నష్టం వాటిల్లిందన్నారు.

# కరీంనగర్‌లో ఐటి దాడుల కలకలం

మొదటి పేజీ తరువాయి...

కుటుంబ సభ్యుతో మంత్రి గంగుల విదేశీ పర్యటనలో ఉన్నారు. మంత్రి ఇంటికి తాళం వేసి ఉండడంతో అధికారులు తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్ళి సోదాలు నిర్వహించారు. గతంలోను గ్రానైట్ క్వారీలలో, గ్రానైట్ రవాణాలో జరిగిన అక్రమార్కులపై ఈడి కొరడా జుళిపించింది. అందులో భాగంగానే మంత్రి గంగుల కమలాకర్, సన్నిహితులు, కుటుంబ సభ్యుల ఇండ్లలో సోదాలు చేపట్టారు. అదేవిధంగా జిల్లాలో గ్రానైట్ క్వారీల యాజమానుల ఇండ్లు, కార్యాలయాలపై ఏకకాలంలో ఐటి, ఈడి సోదాలు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. గతంలో కేవలం నోటీస్‌లతో సరిపెట్టిన ఈడి అధికారులు బుధవారం దాడులు నిర్వహించడం వ్యాపారవేత్తలను, ప్రజాప్రతినిధులను అందోలనకు గురి చేసింది. ఐటి, ఈడి సోదాల విషయం తెలుసుకున్న మంత్రి విదేశీ పర్యటన ముగించుకొని కరీంనగర్‌కు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కరీంనగర్ పట్టణంలో మొత్తం 9 గ్రానైట్ కంపెనీల్లో ఈడి, ఐటి సోదాలు కొనసాగాయి. ఇందులో శ్వేత ఏజెన్సీస్, ఎఎస్ షిప్పింగ్, జెఎం, బ్యాకోసి అండ్ కంపెనీ, మైథాలీ ఆదిత్య ట్రాన్స్‌పోర్టు, కెవికె ఎనర్జీ, అరవింద గ్రానైట్స్, సైండియా ఏజెన్సీస్, పిఎస్‌ఆర్ ఏజెన్సిస్, శ్రీ వెంకటేశ్వర గ్రానైట్స్‌లో సోదాలు నిర్వహించారు. 2011 నుండి 2013 సంవత్సరాల మధ్య కాలంలో గ్రానైట్ అక్రమాలపై ఫిర్యాదులు ఈడి కార్యాలయానికి అందాయి. అప్పట్లో సుమారు రూ. 750 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాలని అక్రమాలకు పాల్పడిన గ్రానైట్ క్వారీల నిర్వహకులకు అధికారులు అదేశించారు. కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా గ్రానైట్‌ను ఎక్స్‌పోర్టు చేసినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అప్పట్లో సిబిఐ, ఈడి కేసులు నమోదు చేశారు. గతంలో గ్రానైట్ వ్యాపారులను ఈడి, సిబిఐ నోటీసులు జారీ చేసింది. గ్రానైట్ రవాణా అక్రమాలపై మళ్ళీ విచారణ ఐటి, ఈడి సంయుక్తంగా నిర్వహించడం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. 12 గంటల పాటు కరీంనగర్‌లో ఈడి సోదాలు కొనసాగాయి. 9 చోట్ల జరిపిన సోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లు చ హార్డ్ డిస్కులు, ప్రింటర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఐటి, ఈడి సంయుక్త సోదాల అనంతరం ఎటుంటి వివరాలు వెల్లడించకుండా అధికారులు వెళ్ళిపోయారు.



**ఎటువంటి అక్రమ లావాదేవీలు జరగలేదు : మంత్రి గంగుల**

దర్యాప్తు సంస్థలకు, ప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో మంత్రి నివాసంలో జరిగిన ఐటి, ఈడి సంయుక్తంగా చేసిన సోదాలపై మంత్రి గంగుల హైదరాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ దర్యాప్తు సంపూర్ణంగా చేయాలని, నిజా నిజాలు తేల్చాల్సిన బాధ్యత దర్యాప్తు సంస్థలదే అని పేర్కొన్నారు. విదేశీ పర్యటనలో ఉన్నపుడే ఈడి అధికారులకు సోదాలు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వీడియోకాల్ చేసి ఇంటి తాళాలు తీయమని చెప్పింది తానేనని వెల్లడించారు. ఇంట్లోని ప్రతి లాకర్‌ని ఒపెన్ చేసి చూడమని చెప్పినట్లు తెలిపారు. శ్వేతా గ్రానైట్ అన్ని కార్యాలయాలు, ఇళ్లలో సోదాలు జరిగినట్లు తెలిపారు. ఐటి ఈడి సోదాల్లో ఎంత క్యాష్ దొరికిందో, ఏమేం స్వాధీనం చేసుకున్నారో వారే చెప్పాలన్నారు. మైనింగ్, రాయల్టీకి సంబంధించిన అంశాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయన్నారు. ఇతర దేశాల నుండి డబ్బులు హవాలా తెచ్చామా లేదా అనే విషయాన్ని ఈడి, ఐటి అధికారులు చూసుకుంటారని పేర్కొన్నారు. ఎటువంటి అక్రమ లావాదేవీలు వారి సంస్థలో జరగలేదని అన్నారు. గతంలో చాలా సార్లు చాలా మంది ఈడి, ఐటిలకు కంప్లైంట్ చేస్తే కూడా సహకరించినట్లు వెల్లడించారు. పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ అనుమతులతో వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో దగ్గరుండి దర్యాప్తుకు సహకరించాలనే ఉద్దేశ్యంతో విదేశీ పర్యటన ముగించుకొని వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి రాబోయేదీ భాజాపా సర్కారే



మొదటి పేజీ తరువాయి...

బిజెపి అంటే టిఆర్‌ఎస్ పార్టీలో భయం మొదలైందని, అందుకే మునుగోడు ఉప ఎన్నికల్లో 86 మంది ఎమ్మెల్యేలు, 16 మంది మంత్రులు, ఎమ్మెల్సీలు, ఒక్కొక్కరు ఒక్కో బూత్ ఇంచార్జిగా వ్యవహరిస్తే భారతీయ జనతా పార్టీ బూత్ ఇంచార్జిలుగా కార్యకర్తలు వ్యవహరించారన్నారు. ఇంతమంది కలిసి సాధించింది కేవలం పదివేల మెజార్టీ అన్నారు. అడ్డగోలుగా డబ్బులు పంచి, పోలీసు, మంత్రుల కాన్వాయ్‌లో డబ్బులు పంపిణీ చేసి పూర్తిగా అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకున్నారని విమర్శించారు. పోలింగ్ రోజు కూడా అక్కడే తిష్టవేశారన్నారు. దాదాపు రెండు నెలల పాటు కష్టపడితే కేవలం పదివేల మెజార్టీ సాధించారని ఎద్దేవా చేశారు. ఎట్టి పరిస్థితుల్లో టిఆర్‌ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి పార్టీయేనని ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో టిఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రజల కోసం ఎవరు పనిచేస్తారో అనేది ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆర్‌ఎస్‌ఎల్‌ను జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఈ నెల 12న తెలంగాణలో పర్యటించనున్నారని ఇట్టి పర్యటనలో భారీ ఎత్తున ప్రజలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం వేములవాడ మండలం పోచెట్టిపల్లి గ్రామంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గోపుబాలరాజు మృతమూర్తి మృతిచెందడంతో ఆయన స్వగృహానికి చేరుకొని వారి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. అలాగే అనుపురంలో బిజెపి నాయకులు ఎర్రం నర్సయ్య మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ, బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, కోల కృష్ణస్వామి, అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, హనుమాండ్లు, మనోజ్, బిళ్ళ కృష్ణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల అర్బర్ పార్క్‌ను ఈ నెల 15 నాటికి ప్రారంబానికి సిద్ధం చేయాలి

**- మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 09, ప్రభాతవార్త:** సిరిసిల్ల అర్బన్ పార్క్‌ను ఈ నెల 15 వరకు ప్రారంబానికి సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్, అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అటవీ అధికారి బాలమణి, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కార్యనిర్వాహక ఇంజనీర్ సుచరన్‌లతో కలిసి అర్బన్ పార్క్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రధాన ముఖద్వారంతో పాటు వాకింగ్, ఒపెన్ క్లాస్ రూం, ఉద్యాన వనాలు, పిల్లల ఆటస్థలాలు, అడ్వెంచర్ గేమ్స్, ఫుడ్ కోర్టులు, పిక్నిక్ ఏరియా, పంచతత్వ పాత్, ఎ టూ జడ్ అల్ఫాబెటిక్ గార్డెన్, ధ్యాన కేంద్రం, శిల్పాలు, బటర్ ఫ్లై గార్డెన్‌లను కలెక్టర్ పరిశీలించారు. సుమారు మూడు కిలోమీటర్ల మేర కాలినడకన అభివృద్ధి పనులను పరిశీలించి కలెక్టర్ అధికారులను పలు సూచనలు చేశారు. పార్క్ ప్రధాన ద్వారం వద్ద ఎల్‌ఈడి విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ చెప్పారు. ప్రవేశ ద్వారం వ్ద పార్క్‌కు సంబందించిన అన్ని వివరాలు తెలిసేలా ప్రత్యేక బోర్డ్‌ను ఏర్పాటు చేయలన్నారు. వారం రోజుల్లో మరుగుదొడ్లను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్‌కు వెళ్ళే దారిలో ఉన్న నీటిత కుంట వద్ద రేయిలింగ్‌ను ఏర్పాటు చేయాలని ఇంగ్లీషు అల్ఫాబెటిక్‌లతో పాటు మిగిలిన నిర్మాణ పనులను సాద్యమైనంత త్వరగా పూర్తి చేసి పెయింటింగ్ పనులను పూర్తి చేయలన్నారు. పార్క్‌లో ముఖ్య ప్రదేశాలు తెలిసేలా సూచికలను ఏర్పాటు చేయలన్నారు.

## నాటుసారా విక్రయాలపై ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్ర గీతాకార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో మెట్‌పల్లి ప్రొహిబేషనల్ ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ రాధకు బుధవారం నాటుసారా విక్రయాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతాకార్మిక సమితి అధ్యక్షుడు పొన్నం తిరుపతిగౌడ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని పలుగ్రామాలలో నాటు సారా విక్రయాలు ఏరులై పారుతున్నాయని, బెల్టు దుకాణాల ద్వారా విక్రయిస్తున్న మద్యం వల్ల గీతా కార్మికులు నష్టపోతున్నారాని తెలిపారు. నాటు సారా(గుడుంబా) తయారీ విక్రయాలు అధికమవడంతో గీతా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారాని కొన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులే గుడుంబా తయారీదారులకు, విక్రయదారులకు అండదండలు అందించడం బాధాకరమని తెలిపారు. దీనిపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుని గీతా కార్మికులను ఆదుకోవాలన్నారు. లేని యెడల తెలంగాణ రాష్ట్ర గీతా కార్మికుల సేవా సమితి ఆధ్వర్యంలో నాటుసారాపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేరేళ్ళ శ్రీనివాస్‌గౌడ్, నరేష్‌గౌడ్, లక్ష్మీనర్సయ్యగౌడ్, లింగాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**- అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు- ఎస్ఐ లక్ష్మారెడ్డి**

తంగళపల్లి, ప్రభాతవార్త :

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న



అయిదు ట్రాక్టర్లను తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట, కస్బే కట్కూర్ గ్రామ శివారులో ఎస్ఐ లక్ష్మారెడ్డి అదుపులోకి తీసుకుని ట్రాక్టర్‌లను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## శబ్ద కాలుష్య నివారణకై ప్రత్యేక డ్రైవ్

**-వాహనదారులకు జరిమానాలు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



అధిక శబ్దంతో రవాణా సాగిస్తున్న వాహనాలకు పోలీసులు భారీ జరిమానాలు విధించారు. బుధవారం శాస్త్రీనగర్ సమీపాన రాజీవ్ రహదారిపై అధిక శబ్దంతో ప్రయాణం చేస్తున్న వాహనాలను అదుపులోకి తీసుకొని శబ్దాలు వచ్చే హారన్ లను తొలగించారు. అనంతరం వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐలు ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనాలకు కంపెనీలు ఏర్పాటు చేసిన హారన్ కాకుండా అధికంగా శబ్దం వచ్చే హారన్ లను బిగించి శబ్ద కాలుష్యం చేస్తున్న వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక ముందు తరచూ దాడులు నిర్వహిస్తామని వాహనదారులు ఎట్టి పరిస్థితిలో అధిక శబ్దం వచ్చే హారన్ లను బిగించవద్దని తక్షణమే వాటిని తొలగించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు అధికంగా శబ్దం వచ్చే బుల్లెట్, యమహా కున్న సైలెన్సర్లను తొలగించాలని సూచించారు. ప్రతి వాహనదారులు విధిగా ధృవీకరణ పత్రాలు,ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాల నిబంధనలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అశోక్‌రెడ్డి, వినీత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభం

బొప్పరండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింగిల్ విండో ఆద్వర్యంలో వడ్ల కొనుగోలు సెంటర్‌ను సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొలిమికుంట గ్రామంలోని ఐకెపి సెంటర్‌తోపాటు ప్యాక్స్ సెంటర్ పెట్టడం వలన రైతులు వడ్లు అమ్ముకోవడం త్వరగా జరుగుతుందని అన్నారు. ఇట్టి ప్యాక్స్ సెంటర్‌ను మంజూరి చేయించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కు కొలిమికుంట ప్రజల తరుఫున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పథకం నూతన పనుల కోసం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, ఫ్యాక్స్ సిఇఒ తిరుపతిరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య, వార్డు సభ్యులు సత్తు తిరుపతి, ఆకుల సురేష్, పంజాల బొందిగౌడ్, సత్తు పర్శరాములు, మాజీ సర్పంచ్ చొక్కల్ల కనుకయ్య, నాయకులు మల్యాల మహేందర్, సత్తు మోహన్, చొక్కల్ల కనుకయ్య, చొక్కల్ల తిరుపతి, తోట రాజన్న, బందరపు కనుకయ్య, సత్తు మోహన్, గుర్రాల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి తిరుపతి, నాగరాజు, గ్రామ ప్రజలు రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు అన్నప్రాసన

ప్రభాతవార్త,గంగాధర...



గంగాధర మండలం కురిక్యాల గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ మేచినేణి నవీన్‌రావు ఆద్వర్యంలో బుధవారం అన్నప్రాసన చేశారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు ఈకార్యక్రమంలో అన్న ప్రాసన చేసి పిల్లలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లీ తండ్రులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎం పద్మావతి,విజయ,ఆశావర్కర్లు మమత,రాధ విద్యార్ల తల్లీతండ్రులు పాల్గొన్నారు.

## అంబుడ్స్ మన్ సేవలపై అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,జగిత్యాల బ్రాంచిలో కళాజాత బృందం వారి ద్వారా జరిగింది.అలాగే ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కి,వివిధ బ్యాంకులలో సేవాపరమైన లోపాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని,ఫిర్యాదు చేసిన తర్వాత 30 రోజుల్లో సమాధానం,పరిష్కారం లభించకపోయినా సంతృప్తికరమైన సమాధానం,పరిష్కారం రాకపోయినా,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంబుడ్స్ మెన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 ఫోన్ ద్వారా సంప్రదిస్తే సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.అలాగే సామాజిక భద్రత బీమా పథకాల గురించి చాలా చక్కగా గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.వెంకట్‌రెడ్డి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛీఫ్ మేనేజర్ గౌతం లక్ష్మీనారాయణ,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జగిత్యాల బ్రాంచి మేనేజర్ ఓ.శ్రీశైలం,ఎఫ్ఎల్‌సి మధుసూదన్‌తో పాటు ఖాతాదారులు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### నల్ల బ్యాడ్జిలతో నిరసనలు తెలపాలి-గౌతం

రామగిరి, నవంబర్09, ప్రభాతవార్త



రామగుండంలోని (ఆర్ఎఫ్‌సీఎల్) ఎరువుల కంపెనీ ప్రారంభంకు భారత ప్రధాన మంత్రి వస్తున్న క్రమంలో సింగరేణిలోని కార్మికులంతా నల్లబ్యాడ్జిలు ధరించి నిరసనలు 12న (శనివారం) మొదటి షిఫ్టులో తెలుపాలని ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య కోరారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య మాట్లాడారు. 12న (శనివారం) రామగుండంలోని (ఆర్ఎఫ్‌సీఎల్) ఎరువుల కార్మాగారం కంపెనీ ప్రారంభంకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి వస్తున్న క్రమంలో సింగరేణిలోని కార్మికుల ఆదాయపు పన్ను తీర్మాణంను ఆమోదించాలని, అదే విధంగా 11వ వేజ్ బోర్డు, సంసన్థ ప్రైయివేట్ పరంకు కేంద్రం అడుగులు వెనక్కు తీసుకోవాలని, తదితర సమస్యలను వేంటనే పరిష్కారంకు కృషి చేయాలని డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జిలు ధరించి నిరసనలు తెలుపాలని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య కార్మికులను కోరారు.

## ప్రభుత్వం వెంట తెలంగాణ ప్రజలు

**-టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య**

కోనరావుపేట,ప్రభాతవార్త



పని చేసే ప్రభుత్వం వెంటనే తెలంగాణ ప్రజలు ఉన్నారనీ టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. బుధవారం కోనరావుపేటలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మొన్న జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించడమే నిదర్శనమన్నారు.తెలంగాణ కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. మునుగోడు ఎన్నికల ఫలితాలు వెలువడంతోనే ఆ ప్రాంతంలో అభివృద్ధి పనులను ప్రారంభించాలని సీఎం కేసీఆర్ ఆదేశించడమే ఆయన పరిపాలన నిబద్ధత అని అన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్ దేశ ప్రజలకు సైతం సేవలందించాలనీ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్ బండనర్సయ్యయాదవ్,సర్పంచ్ మంతెన సంతోష్, మాజీ సెస్ డైరెక్టర్ దేవరకొండ తిరుపతి, టీఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, పోకల సంతోష్, మహేందర్,రామచంద్రం,చంద్రయ్య, రవీందర్, రాస రత్నాకర్, గోట్టె లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి**

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వారికి మద్దతు ధర ప్రకటించి వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. బుధవారం అబ్బాపూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఈర్ల మల్లేశం,ఎంపీటీసీ దండే వెంకటేశం, ఏఎంసీ చైర్మన్ నోముల వెంకటరెడ్డి,వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఉపసర్పంచి రాజవ్వ,డైరెక్టర్లు రాజమల్లు,నల్లాల కనకరాజు, కొమురయ్య, కచ్చు బీరయ్య, పప్పుకుమార్,నరసింహారెడ్డి లతో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ ముట్టడికి విజయవంతం చేయండి

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

బిసి విద్యార్థుల రెండు సంవత్సరాల ఫీజులు,బిసి విద్యార్థులకు రావలసిన పథకాలకి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 10న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్, కార్యాలయం ఆర్‌డిఓ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జగిత్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి విద్యార్థులు సకాలంలో ఫీజులు స్కాలర్‌షిప్‌లు అందక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10వ తేది జిల్లా కలెక్టరేట్,కార్యాలయం,ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని బిసి విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షులు జీకూరి శ్రీహరి, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ స్రామాట్,బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు గుంటి గంగారాం,బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ పాల్గొన్నారు.

## అందుబాటులోకి మోడ్రన్ హిందూ స్మశాన వాటిక

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలో అధునాతనంగా నిర్మించిన మాడ్రన్ స్మశాన వాటిక అందు బాటులోకి వచ్చి ందని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అనీల్, ముని స్పల్ కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సి పాలిటీచే రూ. కోటి 90లక్షలతో స్థానిక సాయిరాంపుర కాలనీలో గల వైకుంతదామం పూర్తి స్థాయిలో ఆధునీకరించబడి ఉందన్నారు. మాడ్రల్ వైకుంతదామం ఆధునీకరణలో కొంతమేర జాప్యం వల్ల పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిందని, సహకరించిన ప్రజలకు, పట్టణ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేసిన ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారన్నారు.

## అనాధ పిల్లలకు ఆర్థికసాయం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని గ్రీన్‌వుడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు మంథని డివిజన్ హైండీకాప్ వెల్ఫేర సొసైటీ అనాధ పిల్లల ఆశ్రమం గోదావరిఖని అనాధ పిల్లల కొరకు రూ. 25వేల ఆర్థికసాయం అందజేశారు. అనాధ పిల్లల ఆశ్రమం కొరకు డబ్బులు జమచేసి సహాయం చేసినందుకు గానూ ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ సంస్థ, కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్‌లు అభినందిచారు. ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఎ.బారీ, గ్రీన్‌వుడ్ పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ మొయిస్, ప్రిన్సిపాల్ ఉమేరియా సుల్తానా, గ్రీన్‌వుడ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*



మండలం లోని వెంకటా పూర్ గ్రామంలోని శ్రీవేంక టేశ్వరస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషే కార్చనలు చేపట్టారు. గత వారం రోజుల నుండి ఆలయం బ్రహోత్సవాల్లో భాగంగా చివరి రోజు జాతర చేపట్టగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రథం లాగారు. అనంతరం ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార ్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్ శారథలింగారెడ్డి, ఆలయ చైర్మెన్ కట్కం రాజేష్, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్యలతో పాటూ ఆయా గ్రామాలకు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బోధన రుసుములు వెంటనే విడుదల చేయాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*



బీసీ విద్యార్థుల రెండు సంవత్సరాల ఫీజులు, బీసీ విద్యార్థులకు రావలిసిన పథకాలకి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంఘ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ విద్యార్థులు సకాలంలో ఫీజులు స్కాలర్‌షిప్‌లు అందక ఇబ్బందులు పడుతున్నారని, వారికి రావాల్సిన పెండింగ్ ఫీజులు స్కాలర్‌షిప్‌లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున ్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, వంశీకృష్ణ, రాహుల్, అక్షయ్, శ్రీధర్, ధర్మతేజ, దాసరి గణేష్, హేమంత్, రాజన్న, ఆనంద్, మధు తదితరులు పాల్గొన్నారు.

## 10వ రోజు రిలే నిరాహార దీక్ష

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని కార్మిక స్వర్ణకార వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్ష 10వ రోజుకు చేరుకుంది. పట్టణంలో



కార్పోరేట్ స్థాయి జ్యువెల్లరీ షాప్‌కు ఫర్మీషన్ ఇవ్వకుండా స్వర్ణకారులను ఆదుకోవాలని కోరుతూ రిలే దీక్ష చేపడుతున్నామన్నారు. ఈ శిబిరానికి జిల్లా స్వర్ణకార సంఘ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు కొండపర్తి భానాచారి, కన్నెకంటి వెంకటేశ్వరచారి, గిరిధర చారి, శ్రీకాంత్, నర్సింహాచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘం కరీంనగర్ అభివృద్ధి సంక్షేమ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తొగిటి సదానందచారి, నాయకులు కిరణ్‌కుమార్, రంగయ్య, లింబాద్రి, శేఖర్‌లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, కార్యదర్శి బెజ్జారపు చందు, రమేష్, కరుణాకర , రాజు, కనపర్తి సత్యనారాయణ, రాంప్రసాద్, చక్రపాణి, గోవర్ధన్, నరేష్, హరీష్, మహేష్, సాయికృష్ణ, ఉదయ్‌శర్మ, శ్యాంసుందర్, గాజేందర్, అశోక్, చందు, శ్రీకాంత్, రమేష్, సురేష్, లవణ్, కిరణ్, నాగరాజు, మారుతి, వెంకటేష్, శ్యామ్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## యంత్రాలను వినియోగిస్తూ లక్ష్యాలను చేరుకోవాలి-జీయం టీవి రావు

*రామగిరి, నవంబర్09, ప్రభాతవార్త*

సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో



యంత్రాలను వినియోగిస్తూ రక్షణతో చేరుకోవాలని ఆర్జీ3 ఏరియా జీయం తన్నీరు వెంకటేశ్వరరావు అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు (ఎస్కెట్) క్రేన్లను, ఒకటి మొబైల్ సర్వీస్ వ్యాన్‌లను ఓసిపి2పిఓ మచ్చగిరి నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక (ఎస్కెట్) క్రేన్ల రూ.27 లక్షలుంటుందని, అదే విధంగా మొబైల్ సర్వీస్ వ్యాన్ రూ.26 లక్షల 32వేల విలువ ఉంటుందన్నారు. ఈ యంత్రాలను పూర్తి స్థాయిలో వాడుకుంటూ సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకొవాలన్నారు. అదే విధంగా ఈ యంత్రాల కొనుగోలుకు నిధులు మంజూరు చేసిన సంస్థ సీఎండి నడిమేట్ల శ్రీధర్, డైరెక్టర్లకు జీయం, పిఓలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

టీబీజీకేఎస్ ఆర్జీ3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఏరియా ఇంజనీరు పి.ఎలీషా, ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా రక్షణ అధికారి సిహెచ్.వెంకటరమణ, పిఈ నాగరాజు, మేనేజర్ కెవి.రామారావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ, ఎస్ఈఎస్. ప్రవీణ్ కుమార్, ఫిట్ సెక్రటరీ రవింశకర్, తదితరులున్నారు.

## పార్లమెంట్ ముందు ధర్నా విజయవంతం చేయాలి-యాదగిరి

*రామగిరి, నవంబర్09, ప్రభాతవార్త*



నవంబర్ 17న పార్లమెంట్ భవన్ ముందు బీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పిలుపునిచ్చారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని సెంటీనరీకానీలో బీఎంఎస్ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పార్లమెంట్ ముందు ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రైయివేట్ పరం కాకుండా అదే విధంగా కార్మికుల వివిధ సమస్యల సాధనపై ధర్నాను చేప్పట్టడం జగురుగుతుందన్నారు. ఈ ధర్నాలో కార్మికులు, కార్మిక నాయకులు అధిక సంఖ్యాలో పాల్గోన్న విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి స్వామి, మాదాసు రవీందర్, కేంద్ర కమీటి సభ్యులు (ఏబికేఎంఎస్) మహిళ ప్రతినిధి ఎర్రవెల్లి రాణి, మహమ్మద్ జానీ, అనుప రమేష్, వల్లేపు సురేష్, శ్రీనివాస్, సంతోష్, తదితరులున్నారు.

## ఉచిత వైద్యపరిక్షలు

*ప్రభాతవార్త,గంగాధర*

గంగాధర మండలం వెంకంపల్లి గ్రామంలో వైద్యఆరోగ్యశాఖ ఆద్వర్యంలో బుధవారం ప్రజలుకు ఉచితంగా వైద్య పరిక్షలు నిర్వహించినట్లు సర్పంచ్ ముక్కెర మల్లేశం తెలిపారు.. షుగర్ వ్యాధి గ్రస్తులకు నెలనెల మొదటి శనివారం పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేస్తునట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైద్యధికారిణి రవళి ఎన్ఎం కృప,ఆశావర్కర్లు,అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# గవర్నర్ అధికారులను కాలరాస్తున్న కెసిఆర్

**- మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్‌రావు**

కరీంనగర్, ప్రభాతవార్త :



గవర్నర్‌ల విచక్షణ అధికారాలను, ప్రజాస్వామ్య హక్కులను ముఖ్యమంత్రి కెసిఆర్ హరిస్తున్నాడని మాజీ శాసనసభ్యులు, అర్టీసి మాజీ చైర్మన్ గోనే ప్రకాష్‌రావు ఆరోపించారు. కరీంనగర్‌లోని ప్రెస్ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గవర్నర్‌కు ఉన్న అధికారులను పక్కనపెట్టి విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు చేయడాన్ని ఖండించారు. విశ్వవిద్యాలయాల్లో ఐదు వేల ఉద్యోగాల నియామకాల విషయంలో కెసిఆర్ ఒంటెద్దు పోకడలకు పోవడం సరికాదన్నారు. గవర్నర్ ప్రోటోకాల్, అధికారాలపై కెసిఆర్ ప్రభుత్వం పెత్తనం చేలాయించాలని చూస్తుందని విమర్శించారు. స్వయం ప్రతిపత్తి గల యూనివర్సిటిలను కెసిఆర్ తన చేతుల్లోకి తీసుకోవానలి చూస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటిల అధికారాలను హరింపజేసి విశ్వవిద్యాలయాల్లో కార్యకర్తలతో ఉద్యోగాలను నింపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. గవర్నర్‌కు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలను తెలంగాణ పాలక పక్షం ఉల్లంఘిస్తుందన్నారు. యూ నివర్సిటిల బిల్లుపై గవర్నర్‌కు సందేహాలు రావడంలో తప్పేముందని ప్రశ్నించారు. సందేహాలు నివృత్తి చేసుకోవడానికి సిఎం కార్యా లయానికి లేఖ రాస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయం సరైందేనని అన్నారు. విశ్వ విద్యాల యాలకు ఉమ్మడి రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా కెసిఆర్ వ్యవ హరిస్తూ కార్యకర్తలతో ఉద్యో గాలను నింపుకోవానలి చూస్తు న్నాడని పేర్కొన్నారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలు స్వచ్ఛంధంగా టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చారని కెసిఆర్ ఇటీవల ప్రగతి భవన్‌లో చేసిన వ్యాఖ్యలు అబద్ధమని తెలిపారు. శాసన సభ్యుల పార్టీ ఫిరాయింపుల విషయంలో పూర్తి వివరాలు తెలుసుకునేందుకు, వివరాలను సమాజం ముందు ఉంచేందుకు సమాచార హక్కు చట్ట ద్వారా సంబంధిత సమాచారాన్ని అందించా లని శాసన సభ కార్యాలయాలను కోరినట్లు వెల్లడించారు. ఈ విషయంపై పది రోజుల్లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఫోటో ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ లక్ష్మారెడ్డి

తంగళపల్లి, ప్రభాతవార్త :



హైదరాబాదులో ఈ నెల 18, 19, 20 తేదీలలో జరగబోయే ఫోటో ఎక్స్ పో పోస్టర్‌ను తంగళపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ సుమన్, సంజీవ్, రాజేష్, సంతోష్, ఆంటోనీ, సందీప్, రాజశేఖర్, అనిల్, రమేష్, రామ్, బాబు, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పండించిన ప్రతి గింజనూ కొంటాం

**-రెండు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**-ప్యాక్ చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు**

కోనరావు పేట,ప్రభాతవార్త



రైతులు పండించిన ప్రతి వరి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు అన్నారు. బుధవారం కోనరావుపేట మండలంలోని సుద్దాల, మంగళ్లపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పూర్తి స్థాయిలో తేమ, తాలు లేకుండా కేంద్రానికి తీసుకవచ్చి, మద్ధతు ధర పొందాలన్నారు. రైతులను ఆశ్రయించి, ధాన్యం విక్రయిస్తే మోసపోతారని అన్నారు. కొనుగోలు చేసిన వరి ధ్యానం డబ్బులను రైతుల ఖాతాల్లోకి నేరుగా పంపిస్తామన్నారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకరావాలన్నారు. సింగిల్ విండో పరిధిలో అన్ని గ్రామాల పరిధిలో ఉన్న కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తామని, రైతులు ఆధైర్యపడోద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల దేవలక్ష్మి,సంతోష్, ఎంపీటీసీ మమత, వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, ఉపసర్పంచ్ నాగరాజు, డైరెక్టర్ నాగిరెడ్డి,నాయకులు మహేష్‌యాదవ్, ఉప్పుల శంకర్, సాసాల రాజు,కాదాస్ అంజయ్య, సుంకరి లక్ష్మన్, కుంటేల్లి రాజయ్య,విజయ్, దాస్,వంగళ శ్రీనివాస్, రైతులు,సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ సంఘ నాయకులు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల హనుమాజీపెట్ గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను బుధవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి హనుమాజీపెట్ గ్రామ ముదిరాజ్ సంఘం అసంపూర్తిగా ఉన్నదని సంఘానికి ప్రహారీ గోడ,రేకులషెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి**

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



రైతులు పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి అన్నారు.బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని బాలపల్లి హనుమాజీ పేట,గ్రామాల్లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు.చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు.గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారుల మాయ మాటలు నమ్మవద్దని,ఒకవేళ నమ్మినా ధాన్యం డబ్బులకు గ్యారంటీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు,సంఘం వైస్ చైర్మన్ శీలం సురేంధర్,డైరెక్టర్ బేతి రాజవ్వ, లక్ష్మారెడ్డి, సీఈవో గాజెంగి వేణు,సెల్స్‌మెన్ మల్లేషం,సర్పంచులు భూపతిరెడ్డి, బొడ్డు దామోదర్,ఎంపిటిసి ఆరే సౌజన్య,తిరుపతి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద హెచ్చరికల బోర్డు ఏర్పాటు చేయాలని వినతి

హుజూరాబాద్, ప్రభాతవార్త :



హుజూరాబాద్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల మూల ములుపు వద్ద తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని అక్కడ ప్రమాద హెచ్చరికల బోర్డును ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళాశాలుగా ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల్లో ఆస్తి నష్టం, ప్రాణ నష్టంతో పాటు అంగవైకల్యానికి గురియై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు తెలిపారు. పాత బృందావన్ దాబా నుండి కోర్టు వరకు రోడ్డును సిసి ద్వారా రెండు వైపులా వెడల్పు చేసి ప్రమాద హెచ్చరికల బోర్డును ఏర్పాటు చేయాలని వారు కోరారు. అంతేకాకుండా జూనియర్ కళాశాలకు ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటుకు మార్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాలీక్ హుస్సెన్, పాక సతీష్, పసుల స్వామి, కొలిపాక సమ్మయ్య, చందుపట్ల జనార్ధన్, వేల్పుల ప్రభాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరూప పరీక్షల్లో కోర విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



ఎల్ఐసి అధ్వర్యంలో నిర్వహించిన జాగరణ వారం కార్యక్రమంలో అవినీతిరహిత భారతదేశం అనే విషయంపై కరీంనగర్ కోర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచి బహుమతులు పొందినట్లు పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఎల్ఐసి అధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరూప పరీక్షల్లో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అక్షయ్, దివ్య, అక్షితలు అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నట్లు ఆయన తెలిపారు. బహుతులు గెలుచుకున్న విద్యార్థులకు సీనియర్ ఎల్ఐసి డివిజనల్ మేనేజర్ ప్రసాదరావు, రాం మోహన్‌రావు, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, విజయలక్ష్మీలు బహుమతులను అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు వర ప్రసాద్, రాంరెడ్డి, సింహచలం హరికృష్ణ, సంతోష్‌రెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

## ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రివ్యూ పిటిషన్ ఫైల్ చేయాలి

**- సేవ్ ఇండియన్ కాన్సిట్యూషన్ అధ్యక్షుడు కొత్తూరి రమేష్**

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు సంబంధించిన ఎమ్మె ల్యేలు, ఎంపిలు భాద్యత తీసుకొని ఇడ బ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషల్ ఫైల్ చేయాలని సేవ్ కాన్సిట్యూషన్ అధ్య క్షుడు కొతూరి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సేవ్ ఇండియన్ కాన్సిట్యూషన్ అధ్వర్యంలో దళిత సంఘాల అధ్వర్యంలో అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరి రమేష్ మాట్లాడుతూ... 103 రాజ్యాంగ సవరణను మళ్ళీ సవరించాలని అలాగే రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలో కూడా ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు కల్పించుకుని భాద్యత తీసుకొని సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ ఫైల్ చేయకపోతే వారి కార్యాలయాలను, ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రత్నం, పాక సతీష్, లలిత, తొగరు బిక్షపతి, వేల్పుల మల్లేష్, బైరి రవీందర్, పర్లపల్లి వెంకటేష్, కొయ్యల మహేష్, వెంకటేష్, చందుపట్ల జనార్ధన్, వేల్పుల ప్రభాకర్, తొగరు స్వామి, పుల్లూరి యాదగిరి, కొలుగూరి ఎల్లయ్య, అప్సర్, జాకీర్ హుస్సెన్, మహ్మద్ పాషా, యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# పార్టీలకు అతీతంగా చెరుకు ఫ్యాక్టరీ పునరుద్ధరణకై పోరాడుతా

**-భారత్ జూడో యాత్రలో చెన్నమనేని శ్రీనివాసరావు**

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>

పార్టీలకు అతీతంగా చెరుకు ఫ్యాక్టరీ పునరుద్ధరణకై పోరాడుతానని భారత్ జూడో యాత్రలో చెన్నమనేని శ్రీనివాసరావు తెలిపారు. భారత్ జూడో యాత్ర నిర్వహకుల ఆహ్వానం మేరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మెదక్ జిల్లా అల్గాదుర్గ్ మీదుగా కొనసాగుతున్న జూడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన సిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చెన్నమనేని శ్రీనివాసరావు, చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, మరో ఇద్దరు రైతులు



భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీతో కలసి కనీసం 30ని.ల పాటు రాహుల్ గాంధీతో బుధవారం మాట్లాడుతూ ముత్యంపేట నిజాం చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించాలని రాత పూర్వకంగా లెటర్ వ్రాసి ఇచ్చి, ఫ్యాక్టరీ గత 7సం.ల నుండి మూతపడగా రైతులు ఉపాధి కోల్పోయి, అక్కడి రైతులు వేరే పంటపై మొగ్గు చూపలేక, ఇల్లు గడవడం కష్టమై ఇంట్లో వాళ్ళ కుటుంబ సభ్యులు గల్ఫ్ బాట పట్టారాని తెలిపారు. గల్ఫ్ వలసలు ఆగుతాయని, ఎంతో మంది యువకులకు ఉపాధి దొరుకుతుందని, చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరించే వరకు ఎంతటి కార్య క్రమాలు నిర్వహించేందుకైనా సిద్ధమని పార్టీలకు అతీతంగా పోరాడుతానని, పునరుద్ధరణ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు కనువిప్పు చేయాలని విన్నవించారు. అలాగే పార్టీలకు అతీతంగా రైతులదరిని కూడగట్టుకుని అన్ని పార్టీలను ఏకం చేసి కర్మాగారం పునరుద్ధరణ కోసం పాటు పాడుతానని తెలిపారు.

## రెడ్‌మిక్స్ ఫ్యాక్టరీ అనుమతి రద్దు చేయాలి

<u>రామడుగు ప్రభాతవార్త:</u>

మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న రెడ్‌మిక్స్ ఫ్యాక్టరీ అనుమతిని రద్దు చేయాలని కోరుతూ బుధవారం టిడిపి పార్టీ మండల అద్యక్షులు అమిరిశెట్టి సుధాకర్ పంచాయితి కార్యదర్శికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇదివరకే విచ్చలవిడిగా కోళ్లఫారాలు ఏర్పాటు చేయడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని పంచాయితీ పాలకవర్గ సభ్యులు రెడ్‌మిక్స్ ఫ్యాక్టరీకి నిబంధనలకు అనుమతి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ పాలక వర్గ సభ్యులు ఇచ్చిన తీర్మాణాన్ని రద్దు పరిచి ఫ్యాక్టరీ అనుమతిని గ్రామ ప్రజల సౌకర్యం దృష్ట్యా రద్దు చేయాలని కోరారు. తాము నివాసం ఉండే చోట ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వడం సరైంది కాదని పేర్కొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**- ప్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్**

<u>తంగళపల్లి, ప్రభాతవార్త :</u>



తంగళపల్లి మండలంలో నేరెళ్ల ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేరెళ్ల ప్యాక్స్ చైర్మన్ కొడూరి భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్‌రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారీలకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రామాణికాల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనందరావు, రైతుబంధు అధ్యక్షులు కొమ్మిటి రాజిరెడ్డి, డైరెక్టర్లు అబ్బాడి అనిల్‌కుమార్, కందుకూరి గణేశ్, రాజయ్య, రైతు సంఘం అధ్యక్షుడు మహిమల మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు ద్యాగ ఎల్లయ్య, కిష్టయ్య, నర్సయ్య, నాయకులు బొంగరపు జనార్దన్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ టాటా ఆటో, జీబు కార్మిక సంఘ అధ్యక్షుడిగా శివలాల్‌నాయక్

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>

పట్టణంలో మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల టాటా ఆటో, జీబు, మ్యాజిక్ వాహనాల, జెఎసి కార్మిక సంఘం నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఏర్పడింది. కాగా నూతన అధ్యక్షుడిగా గుగ్లావత్ శివలాల్ నాయక్, ఉపాధ్యక్షుడిగా రంగు సంపత్‌గౌడ్, పాల్గొన్నారు.

## హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>

భూ తగాదాలో విషయంలో ఓ వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ పట్టణం సుభాష్‌నగర్‌కు చెందిన చింతలతాడెం గంగయ్య అనే వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు గొడ్డలి, కత్తితో దాడిచేసి హత్యాయత్నం చేయగా గంగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి నిందితులను ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ వెల్లడించారు.

## ముందస్తుగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 70వ జన్మదిన వేడుకలను ఇబ్రహీంపట్నం మడల కేంద్రంలో బుధవారం ముందస్తుగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు హాజరైన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రజాప్రతినిధుల, టిఆర్ఎస్ నాయకుల, అభిమానుల మధ్య బుధవారం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ఆయూరారోగ్యాలతో జీవిస్తూ ఉన్న పదవులు పొందాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజాల భీమేశ్వరి, జట్పిటిసి కంఠం భారతి, తహసీల్దార్ మహేశ్వర్, సర ్పంచ్ నేమూరి లత, సింగిల్ విండో చైర్మెన్ బద్దం గోపి, మండల కో ఆప్షన్ సభ్యుడు చిన్నారెడ్డి, ఎంపిటిసి తిమ్మని రాములు, నాయకులు కంఠం రమేష్, జెడి సుమన్, సుద్దాల జగన్, ఉప సర్పంచ్ శేఖర్, నేమూరి నరేష్, దెశెట్టి జీవన్, జింక శ్రీనివాస్, బోరిగం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లపై అనుచిత వాఖ్యలు సరికాదు

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, బిసి సంక్షేమ సంఘం జాతీయ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య శ్రీనివాస్‌గౌడ్‌లు చేసిన అనుచిత వాఖ్యలు సరికావని సిరిపూర్ రెడ్డి సంఘ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని సిరిపూర్‌లో నిర్వహించిన రెడ్డిల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనుచిత వాఖ్యలు ఉపసంహరించుకోకపోతే రాబోయ్యే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరిపూర్ రెడ్డి సంఘ సభ్యులు, మెట్‌పల్లి డివిజన్ రెడ్డి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**- కేసు నమోదు**

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ శివారులోని మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ యాజమానులు ముద్దసాని సమ్మయ్య, రాయవేన సంపత్‌లు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు పట్టుకోగా రెండు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో రైతులు పార్టీలకాతీతంగా పాల్గొనాలి

**-చెరుకు పునరుద్ధరణ కమిటి అధ్యక్షుడు రాజరెడ్డి**

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



మూసివేసిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరించాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఈనెల 11న ఉదయం 11గం.లకు నిర్వహించనున్న రైతు రౌండ్ టేబుల్ సమాశంలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని చెరుకు పునరుద్ధరణ కమిటి అధ్యక్షుడు రాజరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ పునప్రారంభించడానికి రైతులు ఒకతాటిపైకి వచ్చి పోరాడాలని, ఇట్టి రౌండ్ టేబుల్ సమావేశంలో రైతులు పార్టీలకు అతీతంగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు సంఘం నాయకులు మామిడి నారాయణరెడ్డి, లింబరెడ్డి, కంతి హారీ, లైసెట్టి శంకర్, లక్ష్మన్, జలపతిరెడ్డి, ముత్తరెడ్డి, తోట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుంది - ఎంపీపీ స్రవంతి

<u>ఎలిగేడు,ప్రభాతవార్త :</u>



రైతులు పండించిన ప్రతిదానియపుగింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రేణుక,ఎలిగేడు సింగిల్విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,ధూళికట్ట సింగిల్విండో చైర్మన్ వేణుగోపాల్ రావు అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం బురహంయపేట, నారాయణపల్లి, లాలపల్లి,ముప్పిరితోట,లోకపేట గ్రామాల్లో పిఎసిఎస్ ద్వారా ముప్పిరితోట ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2060 బి గ్రేడ్ ధాన్యానికి 2040 మద్దతు ధర ప్రకటించిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వరి కొనుగోలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండల్‌రెడ్డి, సింగిరెడ్డి, ఎల్లవ్వ, ఐలయ్యయాదవ్, దేవరనేని ప్రభావతి,ఎంపీటీసీలు తూడి లక్ష్మి, నారగోని ఎల్లవ్వ, ఐకెపి ఎపిఎం సుధాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ గణపతిరెడ్డి, నాయకులు మోహన రావు, రాజనరసయ్య, బద్దం తిరుపతిరెడ్డి,విజయ్‌లతో పాటు టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరుపై చర్చకు సిద్ధమా...?

రామడుగు ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులపై రామడుగు మండల సర్పంచ్‌లు చర్చకు రావాలని బిజేపి పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు మేకల ప్రభాకర్ యాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లకు నిధుల మంజూరు చేయడంలో జాప్యం చేస్తే ఆ తప్పులను కేంద్ర ప్రభుత్వంపై రుద్దడం సమంజసం కాదని గ్రామాల అభివృద్ధిపై సర్పంచ్‌లకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి నిధులు మంజూరు చేయించుకోవాలని



హితవు పలికారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం రామడుగు మండల సర్పంచ్‌లకు మంజూరు చేసిన నిధులకు సంబంధించిన నివేదికను చదివి విలేకరుల సమక్షంలో చూపించారు. ఈసమావేశంలో పార్టీ మండల అద్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, దళిత మోర్చా అద్యక్షులు సంటి జితేందర్, ఎంపిటిసి సభ్యులు మోడి రవిందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, వేముల శ్రీనివాస్, కనుకయ్య, జయంత్, రాంలక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




## ఆజాధి కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అవగాహాన సదస్సులు

చొప్పదండి ప్రభాతవార్త:



మండలపరిధిలోని కొలిమికుంట గ్రామ పంచాయితీ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ అద్యక్షతన చట్టాలపైన అవగాహాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ సభ్యులు భూమేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలల హక్కులకు భంగం కలిగితే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి కాల్ చేసి తెలుపాలని సూచించారు. జిల్లా న్యాయసేవా సదన్ అడ్వకేట్ మర్రి రాజేశం, ప్యారా లీగల్ వాలంటీర్ వెల్మ బాపురెడ్డి పాల్గొని న్యాయసేవా చట్టాలపై అవగాహాన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ 1098 ఎంపిటిసి తోట కోటేష్, వార్డు సభ్యులు సత్తు తిరుపతి, ఆకుల సురేష్, సత్తు పర్శరాములు, ఫ్యాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య, జిల్లా కౌన్సిలర్ భూమేష్, అంగన్‌వాడి టీచర్ మల్లీశ్వరి, నాయకులు మల్యాల మహేందర్, సత్తు మోహన్, చొక్కల్ల కనుకయ్య, చొక్కల్ల తిరుపతి, తోట రాజన్న, బందరపు కనుకయ్య, సత్తయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రజక సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిని సన్మానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రజక సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ శాలువతో సత్కారించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రజక సంఘం సమస్యల పరిష్కారంలో ముందుడాలని అన్నారు. రజక సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. మరిన్ని పదువులను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బిఆర్‌ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు సంకపాక మనోజ్, యువజన విభాగం నాయకులు వరుణ్, మునీర్, వివిధ నాయకులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలి

### బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మ లక్ష్మణ్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ బీసి జనాభా 52శాతం ఉన్నందున విద్యా ఉద్యోగ రంగాల్లో 52శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. కేంద్రం ప్రభుత్వం వెంటనే బీసి కుల గణన చేపట్టాలని అన్నారు. విద్యా ఉద్యోగ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. జనాభా దామషా పద్దతిలో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం, జిల్లా అధ్యక్షుడు పులి రాంగోపాల్, సుధాకర్, కాలేరు రాజన్న, బసవయ్య, తిరుపతి, బాలాగౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సెస్‌లో అధికారుల డైరెక్టర్‌ల పదవులను పునరుద్ధరించండి

### - సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 09, ప్రభాతవార్త :



సెస్ సంస్థలో అదికారుల డైరెక్టర్‌ల పదవులను పునరుద్దరించాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అద్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుదవారం సెస్ కార్యాలయంలో ఎండికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యలో నిలిపివేసిన అధికారుల డైరెక్టర్‌ల పదవులను వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. సెస్ బైలాలో కూడ డైరెక్టర్ హోదాలో నామినేట్ అధికారులు డిసిఓ, ఆర్ఈసి, ఎస్ఈ, సెస్ ఎండిలను నియమించవచ్చన్నారు. పాలక వర్గానికి మింగుడు పడక అధికారుల డైరెక్టర్ పోస్టులను నియమించడం లేదని విమర్శించారు. సెస్ బైలాలలో పారదర్శకంగా ఉండేందుకు ఈ పదవులను ఏర్పాటు చేయగా పాలకవర్గం నీరుగారుస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం జరిగే సెస్ ఎన్నికల తరువాత అధికారులు నలుగురిని నామినేట్ పదవుల్లో నియమించేలా చర్యలు తీసుకోవాలని ఎండిని కోరారు. ఈ కార్యమ్రంలో చీకోటి అనిల్ కుమార్, చిప్ప దేవయ్య పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సిజిడి పారామిలిటరీకి ఎంపికైన శ్రీరాములపల్లి వాసి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన మేకల అన్వేష్ ఎస్ఎస్‌సిజిడి పారామిలిటరీకి ఎంపికైనాడని గ్రామ సర్పంచ్ టి.మొగిలి తెలిపారు. తమ గ్రామానికి చెందిన మేకల లక్ష్మయ్య, జయమ్మ దంపతుల కుమారుడైన మేకల అన్వేష్ చిన్ననాటి నుండి చదువుల పట్ల, క్రీడల పట్ల ఎంతో శ్రద్ధ చూపెట్టేవాడని ఇతని విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాలలోనే జరిగిందని తెలిపారు. ఇతను ఎస్ఎస్‌సిజిడి పారామిలిటరీకి ఎంపిక కావడం పట్ల గ్రామ సర్పంచ్ టి.మొగిలితో పాటు ఉపసర్పంచ్ రవికుమార్, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పిల్లలు కష్టపడి చదువుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఫాక్స్ చైర్మన్

కొడిమ్యాల ప్రభాత వార్త:



నాచుపల్లిలో ఫాక్స్ సెంటర్‌ను ప్రారంభించిన కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు మాట్లాడుతూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్, సర్పంచ్ లత తిరుమలేష్, ఫాక్స్ డైరెక్టర్స్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసీలు తెరాస ఉపాధ్యక్షులు రొడ్డ శరత్, తెరాస నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మండల బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షునిగా ఎన్నికైన కోట సురేందర్ ను సుల్తానాబాద్ వాకర్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం ఉదయం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ ఐల రమేష్, సరోత్తమ్‌రెడ్డి, భాస్కర్, సుమన్, శ్రీనివాస్, మల్లేశం, ఎల్లయ్య, రవీందర్, వెంకటేవ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠదామం పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

పట్టణంలోని వైకుంఠదామం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. బుధవారం వైకుంఠదామన్ని చైర్‌పర్సన్ జిందం కళ పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జన నివాస ప్రాంతలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో అవసరమో వైకుంఠదామ పరిసర ప్రాంతలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అధికారులు ఎప్పుడు పరవేక్షించాలని సూచించారు. మురికి నీటి సరపరా వ్యవస్థ సరిగా లేని కారణంగా ఏర్పడిన మురికి నీటి గుంతలను పూడుస్తూ తక్షణమే మురికి నీటి ప్రవాహంకు కచ్చ కాలువ ఏర్పాటు చేయాలని అధికారులను అదేశిస్తు శాశ్వత ప్రాతిపాదికన మురికి కాలువ



నిర్మాణం చేపట్టడం కోసం ప్రణాళిక తయారు చేసి నిర్మాణ వ్యాయాలను తయారు చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ దేవదాస్, జిల్లా వెలుమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కల రామారావు, డిఈ ప్రసాద్, ఎస్ఐ సత్యనారయణ, ఏఈ వరుణ్, టిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





### - భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలో చందుర్తి-రామన్నపేట అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం బుధవారం అత్యంత కన్నుల పండువగా జరిగింది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ఆలయంలో హోమం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అటవీ ప్రాంతంలో వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కళ్యాణానికి పూలతో ముస్తాబు చేశారు. అలాగే జాతర కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, తెరాస పార్టీ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి, జడ్పిటిసి నాగం కుమార్, స్థానిక సర్పంచ్ దుమ్ము అంజయ్య, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సింగిల్విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, నాయకులు పొన్నాల శ్రీనివాసరావు, పులి సత్యం, గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, ఏనుగుల శ్రీనివాస్, రాజేశ్వరరావు, కనకరాజు, మార్త సత్తయ్య, బైరగోని రమేష్, పోతరాజు నగేష్, లింగాల మల్లయ్యతో పాటు పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# మానవసేవయే మాధవసేవ

### - వేద పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అనాధలకు, వృధ్దులకు సేవచేస్తే భగవంతుడు చేసినట్టేనని శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని సురభి గోశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా సాగుతున్న 48వ శ్రీ మద్భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం బుధవారం 6వ రోజుకు చేరుకుంది.ప్రముఖ జ్యోతిష్య,వాస్తు,పౌరానిక వేద,వేదాంగ పండితోత్తములు శ్రీనంబి వేణుగోపాళాచార్య కౌశిక్‌చే అద్భుతమైన రీతిలో నడుస్తుంది. సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం,ప్రతిరోజు 2 పూటలా నడుస్తుంది. అలాగే 2 పూటలా పూర్ణహుతి ఉంటుంది. శిబిచక్రవర్తి, బలి చక్రవర్తి వృత్తాంతం, భాగవత, రామాయణం, మహా భారతంలోని వివిధ గట్టాలను ఆచార్యులు కళ్లకు కట్టినట్టుగా తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన డా.వి.చంద్రశేఖర్ శాస్త్రీ గోవు యొక్క శక్తి, గోవు అందించే ప్రాణవాయువు గురించి,గొప్రదక్షిణ వల్ల రోగానిరోధక శక్తి ఎలా పెరుగుతుందో ప్రత్యక్షంగా నిరూపించి చూపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు, జ్యోతిష్య పండితులు నమిలికొండ రమణాచార్యులు,గీతా సత్సంగ్ కార్యదర్శి పాంపట్టి రవీంధర్,గోశాల అధ్యక్షుడు రాజిరెడ్డి,కార్యదర్శి కమలాకర్‌రావు,మంచాల జగన్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం,జిడిగే పురుషోత్తం,వికాస తరంగిని జమున బృందం,సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రముఖ గాయకులు రామ్మోహన్‌రావు, ప్రముఖులు, వివిధ గ్రామాల నుండి వచ్చి భక్తులు పాల్గొన్నారు.నేడు కళ్యాణంతో కార్యక్రమం ముగుస్తుందని నిర్వాహకులు పాంపట్టి రవీంధర్ తెలిపారు.



# విద్యార్థులు ప్రణాళికబద్దంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### - జిల్లా విద్యాధికారి మాధవి



**మంథని - ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర హైస్కూల్‌లోవిద్యార్థులకు టీషర్ట్లు అందించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ పాఠశాలలోని పూర్వ విద్యార్థులు ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న దాదాపు 200మంది విద్యార్థులకు టీషర్ట్స్ అందించటం ఎంతో సంతోషకరమన్నారు. ఒకే విధమైన టీషర్ట్లు ధరించటంతో అందరు ఒకటేనన్న భావన వస్తుందన్నారు. భవిష్యత్తులో మంచి స్థానంలోకి చేరుకుని మీరుకూడ చదువుకున్న పాఠశాలకు ఏదోవిధంగా సహాయపడేవిధంగా ఉండాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలన్నారు. క్రీడలతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులకు ఆరోగ్యం కూడచాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, ఎస్సై వెంకటేశ్వర్, 2001 బ్యాచ్ విద్యార్థులు కావేటి సతీష్, పర్సవేన మోహన్, ఎరుకల చంద్రశేఖర్, సందీప్, రాజశేఖర్, పిఇటీ డాక్టర్ దొమ్మటి రవి,ఉపాధ్యాయులు రాజిరెడ్డి, జ్యోతి, శైలజ, రవి, సంపత్, షకీ, మహేందర్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుగట్ల గ్రామాన్ని సందర్శించిన ఆర్టీసీ డిఎం



**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామాన్ని వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ భీమ్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని, ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే సురక్షితమైన గమ్యస్థానానికి చేరుకుంటారని చెప్పారు. అతి తక్కువ ఖర్చుతో ప్రయాణీకులను గమ్య స్థానాలకు చేరుస్తున్నామని, ప్రతిఒక్కరూ ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రయాణీకుల కోసం రకరకాల రాయితీలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెళ్ళిళ్ళు శుభ కార్యాలకు ఆర్టీసీ అతి తక్కువ ధరతో బస్సు సౌకర్యం కల్పిస్తుందన్నారు. గ్రామంలోని దివ్యాంగులు, డయాలసిస్ పేషెంట్లకు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు పాస్‌లు అందిస్తామని చెప్పారు. సంస్థలో ప్రవేశపెట్టిన కార్గో పార్సిల్ ద్వారా అతి తక్కువ ధరలకే పార్సిల్‌ను గూడ్స్‌ను మీరు కోరిన చోటుకు పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోయినేని కరుణాకర్, మహిళా సంఘాలు, ఆర్టీసీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ కులవృత్తుల అభివృద్ధికి ప్రాధాన్యత

### - తెలంగాణ అభివృద్ధి ముందంజ - రాష్ట్రంలో తాగు సాగునీటికి డోకలేదు

### - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ కులవృత్తుల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ చింతకుంట చెరువులో బుధవారం సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద 100% రాయితీతో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెరువులో చేపపిల్లలను వదిలిన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.అనంతరం పెద్ద చెరువు,లింగం చెరువు చేప పిల్లలను గంగపుత్రులకు అందజేసిన ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్‌పర్సన్.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చెరువులను,నిర్లక్ష్యం చేశాయని,చింతకుంట మినీ టాంక్‌బండ్ అభివృద్ధికి 3 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.పలు విడతల్లో మిషన్ కాకతీయ ద్వారా 172 చెరువులు అభివృద్ధి చేసుకున్నామని,భూగర్భ జలాలు పెరిగి,మత్స్య కార్మికులకు మంచి ఉపాధి అవకాశాలు లభించాయని,కేంద్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ ఆదర్శంగా అమృత్ సరోవర్,మిషన్ భగీరథ ఆదర్శంగా హర్‌ఘర్ హల్ ప్రారంభించాయని,తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలించిందని పేర్కొన్నారు.గంగపుత్రులకు మోపాడ్, వ్యాన్, జీప్, లైఫ్ జాకెట్, బోట్‌లు అందజేశారు.సొసైటీలో కమిటీ మేరకు సభ్యులను పెంచే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.అన్ని కుల సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పక్షాల అసత్య ప్రచారం నమ్మవద్దని,గతానికి ఇప్పటికీ తేడాను అంచనా వేసి చూడాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు.

**చైర్‌పర్సన్ మాట్లాడుతూ...:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. అని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వారి యొక్క స్వయం అభివృద్ధి ఆర్థిక అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ ఫలాలు చేపడుతున్నారని అన్నారు. గంగపుత్రులకి చేపపిల్లలు,రొయ్య పిల్లలు ఇవ్వడమే కాకుండా వారికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ నెట్స్,సేఫ్టి కోసం లైవ్‌జాకెట్స్, వాహనాలు విడతల వారిగా అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సహకారంతో మనకున్న 5 చెరువులని చాలా అద్భుతంగా చేసుకున్నామని,గతంలో చింతకుంట చెరువు దగ్గరికి రాని పరిస్థితి ఉండేదని,అంత దుర్గంధంగా ఉన్న చెరువును ఇప్పుడు ఎంతో అందంగా ఆహ్లాదంగా పచ్చని చెట్లతో బతుకమ్మ ఘాట్లతో,ప్రకృతి రామనియంతో మనం ఇక్కడ కూర్చున్నాం అంటే దానికి కారణం అభివృద్ధి ప్రదాత సంజయ్ అన్ననే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్లు బాలే లతశంకర్,పద్మావతి,పవన్,మత్స్య సహకార సంఘ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల అంజయ్య,జిల్లా మత్స్యశాఖ అధికారి దామోదర్,ఎడి శ్రీనివాస్,గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, కౌన్సిలర్‌లు పాంబాల రామ్‌కుమార్,కుసరి అనిల్, జగదీష్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్,బింగి రాజేశం,కూతురు శేఖర్, భూమయ్య, కృష్ణరావు, గంగారాం, వెంకన్న, సంకే మహేష్, ఫాహీం, మోహన్, క్రాంతి, శ్రీనివాస్, రహమాన్, సురజ్, ప్రవీణ్‌రావు, గంగపుత్ర సంఘ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ స్థాయి సిస్టోబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు



**మల్యాల, ప్రభాత వార్త:** ఇటీవల బెంగళూర్‌లో మూడు రోజుల పాటు సిస్టోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సిస్టోబాల్ పోటీల్లో మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల అల్ఫోర్స్ (ఎన్ఎస్‌వి) పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి కాంస్య పథకాలను సాధించారు. ఈ మేరకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి, విద్యార్థులు కీర్తి, హర్షినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్రమోడి సభను
# విజయవంతం చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్రమోడి ఈ నెల 12న రామగుండంలోని ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించడం కోసం 6120 కోట్లతో జాతికి అంకితం చేయనున్న శుభ సందర్భంగా రామగుండంలోని ఎన్‌టిపిసి లో భారీ బహిరంగ సభ ఉన్నందున ఆ సభకు రైతులు మహిళలు మేదావులు వ్యాపారస్తులు పార్టీ నాయకులు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్రమోడి సభను విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు.

## ధాన్యం కేంద్రాలను రైతులు
# సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సది వ్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రలో, తిమ్మాపూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, ఐకెపి ఆధ్వర్యంలో యామాపూర్, ఫకీర్‌కొండాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యంలో తాలు, తప్ప లేకుండా రైతులు జాగ్రత్తగా చూసుకోవాలని, సెంటర్‌కు తీసుకవచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని రైతులతో తెలిపారు. అలాగే తూకం వేసిన వెంటనే రైతులకు ఇబ్బంది కలగకుండా వడ్లను పంపే విధంగా చూడాలని తహసీల్దార్ మహేశ్వర్‌కు, ఏవో దీపిలకు సూచించారు. ఈ కార్యక్రమలో ఎంపిపి జాజాల భీమేశ్వరి, జడ్పిటిసి కంఠం భారతి, ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షుడు పొనకంటి వెంకట్, సర్పంచ్‌లు నేమూరి లత, నేరేళ్ళ హేమలత, తలారీ మనీష, సోమ ప్రభాకర్, గుంటి లక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు చిన్నారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్లు బద్దం గోపి, శ్రవణ్‌కుమార్, నాయకులు కంఠం రమేష్, మాజీ ఎంపిపి నేరేళ్ళ దేవేంధర్, దశరథ్‌రెడ్డి, జెడి సుమన్, కాటిపెల్లి రాజారెడ్డి, భూక్య లింబాద్రి, లోక నరేంధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన
# పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

సారంగాపూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన కొలపాక సుమలత రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా,బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పరామ ర్శించారు. వెంట సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు

### - పైలెట్ ప్రాజేక్టుగా కరీంనగర్ జిల్లా ఎంపిక
### - జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

చొప్పదండి ప్రభాతవార్త:



సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి అనంతలక్ష్మి తెలిపారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రోనాల్డ్ ఆదేశాల మేరకు వైద్యశాఖ ఆద్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని వారు ( పారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాను పైలెట్‌ప్రాజేక్టుగా గుర్తించి గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు కన్ను, ముక్కు, చెవి, గొంతు, థైరాయిడ్ రక్త పరీక్షలు ఇతరాత్రా సమస్యలపై సంపూర్ణ వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అంద జేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే రాణిస్తారని అన్నారు. మొదటగా చొప్పదండి సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో ఈ శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 10న హుజు రాబాద్‌లో, 11న అల్గునూర్‌లో, 12న చింత కుంటలో, 15న నగునూర్‌లోని డిగ్రీ కళాశాలలో, 17న రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో, 18న జమ్మికుంటలో, 19న మానకొండూర్‌లో ఈ వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి జువేరియా, ఐఆర్‌సిఒ సూర్య ప్రకాశ్‌రావు, డిసిఒ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి, ఇంచార్జ్ ప్రశాంతి, పలువురు వైద్య సిబ్బంది గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ జూడో యాత్ర మహోన్నత కార్యక్రమంగా ముందుకు సాగుతుంది

### -భారత్ జూడో యాత్రలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భారతదేశ వ్యాప్తంగా ప్రజలందరి మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర మహోన్నత కార్యక్రమంగా నిర్విరామంగా ముందుకు సాగుతుందని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు తెలిపారు. బుధవారం భారత్ జూడో యాత్రలో టిపిసిసి కల్వకుంట్ల సుజిత్‌రావు జూడో యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో అడుగులో అడుగుగా తోడై కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి విస్తరణ, బలోపేతం కోసం పాటుపడదామని తెలిపారు. ఇట్టి యాత్ర తెలంగాణలో విజయవంతం అయ్యేలా యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు,రైతులకు, కార్మికులకు, కూలీలకు, మహిళలకు, సంబంధిత వర్గాలకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పాలనోల దేశవ్యాప్తంగా ప్రజలలో కులమతాల పేరుతో ద్వేషం నింపుతూ మంచితనం, మానవత్వం, వివిధ వర్గాలు, వర్ణాలు, అభిప్రాయాలు ఏకం కాకుండా విభజించి పాలించు అనే మూల సూత్రంతో ఎన్నో రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రభుత్వాలను కూల్చుతూ పూర్వపు రాజుల, చక్రవర్తులు రాజ్యాధికారం కోసం దండయాత్ర చేసినట్లుగా రాజ్యాధికార పిచ్చితో ప్రజలలో చిచ్చు పెడు తున్నారాని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కులమత వర్గ, వర్ణ భాష, లింగ బేధాభిప్రాయాలు లేకుండా ప్రజలందరిని ఏకం చేసే విధంగా ప్రేమ భావం నింపుతూ దేశానికి పూర్వ వైభవాన్ని తెచ్చుకునేందుకు భారత్ జూడో యాత్ర ద్వారా ప్రయాస పడుతున్నారాని తెలిపారు. ఇట్టి యాత్ర కాశ్మీర్ చేరే వరకు ఎవరు అడ్డుకోలేరని ప్రజలందరూ తోడుండి దీవిస్తారాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ మద్ధతు ధరను
# సద్వినియోగం చేసుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:

రైతులు ప్రభుత్వ మద్ధతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలం కనపర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి లు ముఖ్య అతిధులుగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభించిందని, కావున రైతులంతా మద్ధతు ధరను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్లపల్లి రమేష్, మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఐకెపి సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జయంత్‌కు మహా ఆది సేవా సమితి చేయూత

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



మహా ఆది సేవ సమితి ఆధ్వర్యంలో ధర్మారం గ్రామంకు చెందిన మోతే జయంత్ ఎంబిబిఎస్ చదువు కొరకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆర్థిక చేయూత అందించారు. మాదిగ ఉప కులాలకు ఈ సంస్థ సహాయం చేస్తుందని వారు తెలిపారు. మాదిగ ఉద్యోగులు, మాదిగ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో మాహా అది సేవా సమితి పై చదువులకు సహయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మొలుగూరి సదయ్య, వకీల్, టీచర్ స్వామి హుజురాబాద్‌లు పాల్గొన్నారు.

## వరి ధాన్య కొనుగోలుపై తొలగని
# సందిగ్ధం, ఆందోళనలో రైతులు

### ఇదే అదనుగా దాళారులు రైతులకు నగదు ఎరవేస్తున్న వైనం
### కేంద్రానికో నిర్ణయంతో బిక్కు బిక్కుమంటున్న రైతులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించి వారం రోజుల గడుస్తున్నప్పటికి రైతుల్లో ఆందోళనతో బాటు సందిగ్ధం నెలకొంది. మండల వ్యాప్తంగా 17గ్రామాల పరిధిలో సింగిల్ విండో, ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో దాదాపు 19కేంద్రాలు ఓపెన్ చేశారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నది, కానీ ధాన్యం తూకం వేసే సమయంలో స్పష్టత కొరవడి పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని రైతులు ప్రభాతవార్త దృష్టికి తీసుకురావడం జరిగింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు బస్తా తూకం 42కిలోలు, హమాలీ క్వింటాలుకు 50రూపాయలు, ట్రాక్టర్ కిరాయి 400రూపాయలు గా తీసుకుంటున్నారని రైతుల ఆందోళన చెందుతున్నారు. కొన్ని గ్రామాల్లో పై నిబంధనలు అమలు అవుతున్నాయని, మరో కొన్ని గ్రామాల్లో తూకం పెండింగ్ ఉన్నదని అంటున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే హామాలీ క్వింటాలుకు 42రూపాయలు, 45రూపాయలు ఉన్నాయని, ఇతర గ్రామాల్లో మాత్రం 50రూపాయలు అని అంటున్నారు. ఇలా రక రకాల సమస్యలతో రైతులు సతమతమవుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఒకే విధమైన నిబంధన తేవాలని ఆయా కేంద్రాల నిర్వాహకులను రైతులు కోరుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర దేవుడెరుగు కానీ, దళారులు ఇదే అదనుగా రైతులను 1900రూపాయలకు క్వింటాల్, పదిహేను రోజుల్లో పేమెంట్, లేదంటే నగదుగా అయితే 1850రూపాయలు ఇచ్చి ధాన్యం కొనుగోలు తీసుకుంటామని ఆశ పెడుతున్నారు. మొత్తానికి ఇటు కేంద్రాల నిర్వాహకులు, అటు దళారులు రైతులను అయోమయానికి గురి చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరతో బాటు సూచించిన నిబంధనల మేరకు అన్ని కేంద్రాల్లో ఒకే విధమైన పద్దతి అమలు పరిచి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



# పోడు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలి

మంథని - ప్రభాతవార్త

మండలంలో ఉన్న పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గిరిజనులు బుధవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వెంకటాపూర్ గ్రామశివారులోని సర్వేనంబర్ 86లో 209 ఎకరాల భూమిని అక్కడి గిరిజనులు, నాయకపోడులు గత 40సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఇలాంటి వారికి వెంటనే ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలన్నారు. కాగా ఇట్టి భూముల్లో గిరిజనులను రానీయకుండా అటవీశాఖ అధికారులు భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. గిరిజనుల పైన అటవీశాఖ అధికారులు అక్రమ కేసులుపెట్టి జైలుకు పంపిస్తున్నారని వారు అన్నారు.



ప్రభుత్వం ఇప్పటికైన పోడు భూముల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్‌తో పాటు గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక

మంథని రూరల్ - ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లటానికి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం మండలంలోని చిన్నఓదాల, గోపాల్‌పూర్ గ్రామాల్లో ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్లడుతూ చిన్న ఓదాల గ్రామం నుండి అడవిసోమన్‌పల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం కోసం కృషి చేస్తానని ప్రభుత్వం నుండి మంజూరైయ్యే నిధులతో గ్రామాల్లో సక్రమంగా అభివృద్ధి పనులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే నిధులు అన్ని ప్రజల సోమ్మేనని రాష్ట్రం ఏర్పడకముందు ఏర్పడిన తరువాత జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించి చర్చించాలన్నారు. నియోజక వర్గంలో ఎక్కువ కాలం ఎ^రిపాలించిన కుటుంబం ఏనాడు ప్రజల గురించి అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా అయిన తరువాత నియోజకవర్గంలోని ప్రతిగ్రామాన్ని పట్టించుకుని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లానని ఆయన అన్నారు. చిన్న ఓదాలను అన్నివిధాలుగా అబివృద్ధి చేసేవిధంగా తాను కృషిచేస్తానన్నారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం వస్తే ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు చర్చించాలన్నారు. ఈ సందర్బంగా చిన్న ఓదాలలో రూ.20లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని అదేవిధంగా రూ.20లక్షలతో నిరి ్మంచిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. గ్రామానికి అభివృద్ధి పనులు ప్రారంభించటానికి వచ్చిన జడ్పీ చైర్మన్‌ను



గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఓదాల సర్పంచ్ బాపు, గోపాల్‌పూర్ సర్పంచ్ కెక్కెర్ల సునిత, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబందు అద్యక్షుడు ఆకుల కిరణ్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిదులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా నిలుస్తున్న కొనుగోలు కేంద్రాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం మంథని సింగిల్‌విండో ఆధ్వర ్యంలో మంథని మార్కెట్ కమిటీ కార్యాలయంలో, గంగాపురి, గోపాల్‌పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వరిధాన ్యం కొనుగోలు కేంద్రాల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా నిర్వహించుకోవాలని అదేవిధంగా రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాని ్న విక్రయించి మద్దతుధరను పొందాలన్నారు. అదేవిధంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కోనుగోళ్లకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ నాణ్యత ప్రకారం 17శాతం తేమ ఉండేవిధంగా



ధాన్యాన్ని తీసుకరావాలాన్నరు. కొనుగోలు కేంద్రాల్లో ఏగ్రేడ్ ధాన్యానికి రూ.2060, సాదారణ రకానికి రూ.2040 మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, గోపాల్‌పూర్ సర ్పంచ్ కెక్కెర ్ల సునిత, సర ్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, ఎంపిటిసిలు మిర్యాల ప్రసాదరావు, పెగడ శ్రీనివాస్, తొంబురపు సుజాత, చెరుకుతోట ఓదెలు, నాయకులు గొబ్బూరి వంశీ, మండల టిఆర్ఎస్ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్

# కాయతోలుచు గులాబీ రంగు పురుగు యాజమాన్యంపై క్షేత్ర దినోత్సవం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

కెవికే ఆధ్వర్యంలో కాయ తోలుచు గులాబీ రంగు పురుగు యాజమాన్యంపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. పత్తిలో పిబి నాట్ సంపర్క ఇచ్చిన ప్రక్రియ ద్వారా పత్తిలో గులాబీ రంగు కాయ తోలుచు పురుగు యాజమాన్యంపై క్షేత్ర దినోత్సవాన్ని బుధవారం జమ్మికుంట మండలంలోని కాపులపల్లి గ్రామంలో నిర్వహించారు. ఇది ఎప్పుడైతే పత్తి మనకు 45 రోజుల దశలో అంటే పత్తి పూతకు వచ్చే దశలో ఒక ఎకరాన 150 నుంచి 150 డిస్పెన్సర్ సెంటర్ వీటిని 1508 మొక్కలను గనక కట్టుకున్నట్లయితే ప్రతి చుట్టూ కూడా ప్రతి రెండు మొక్కలకు ఒక డిస్పెన్సర్ కట్టుకోవాలి. అదే విధంగా లోపల కూడా ప్రతి ఐదు మీటర్లకు ఒకటి గనుక కట్టుకున్నట్లయితే ప్రతి పది మొక్కలకు ఒకటి కట్టుకున్నట్లయితే మొక్కసంపర్క విచ్చిన్న ప్రక్రయ అంటే ఎక్కడ పురుగు యొక్క హార్మోన్ ఇది మొక్క డిస్పెన్సర్స్ అనేది రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ మొక్క ఆర్డర్ ఎక్కడ పురుగుల హార్మోన్ ఇక్కడ రిలీజ్ చేయడం వల్ల మగారెక్కల పురుగు ఇక్కడ ఆడ రెక్కల పురుగు ఉందని చెప్పేసి వీటిని చుట్టే తిరగడం వల్ల మిగిలిన ఆర్డర్ రెక్కల పురుగుల్లో తోటి మొక్క మగారెక్కల పురగులు కూడా మనకు సంపర్కం జరిగాక అంటే గుడ్ల దశను కూడా పెట్టక మనకు ఈ మొక్క పత్తిలో గులాబీ రంగు పురుగును నివారణ చేయడం అనేది జరుగుతుందన్నారు. గామ సర్పంచ్, డైరెక్టర్ డాక్టర్ వైజీ ప్రసాద్, ఫౌండర్ డాక్టర్ గోవింద్ గుజార్, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ భగీరథ చౌదరి జిల్లా వ్యవసాయ అధికారి వి. శ్రీధర్, పిడి ప్రియదర్శిని, అసిస్టెంట్



మేనేజర్ రఘుపతి రెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి, ఏడిఏ సునీత, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వెంకటేశ్వర రావు, కెవికె శాస్త్రవేత్తలు డి. శ్రీనివాస్ రెడ్డి, జి. వేణుగోపాల్, జె. విజయ్, రైతు బంధు సమితి కన్వీనర్ జమ్మికుంట వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి, రామచంద్ర రావు, ప్రాజెక్టు సిబ్బంది ఇన్‌ఫుట్ డీలర్లు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌జోడో యాత్రలో సోషల్‌మీడియా ఇంఛార్జీ కిరణ్

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో భాగంగా పెద్దపల్లి జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు ద్వార రాహూల్‌గాంధీ జోడో యాత్రలో పాల్గొనగా తనను ప్రత్యేకంగా రాహూల్‌గాంధీకి తమ నాయకుడు శ్రీధర్‌బాబు పరిచయం చేశాడని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా సోషల్‌మీడియాలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని తనకు రాహూల్‌గాంధీ సూచించాడని ఆయన తెలిపారు. భారత్ జోడో యాత్రతో తనకు రాహూల్‌గాంధీతో కలిసి నడిచే అవకాశం రావటం ఎంతో అదృష్టమన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన మంథని ఎమె ్మల్యే ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బడుగులకు ఆదర్శనీయుడు దొడ్డి కొమురయ్య

మంథని - ప్రభాతవార్త



బడుగులకు ఆదర్శనీయుడుగా దొడ్డి కొమురయ్య నిలిచాడని ఆలాంటి మహానీయుని విగ్రహాన్ని మంథనిలో ఏర్పాటు చేసుకోవటం ఎంతో సంతోషకరమని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని పెట్రోల్‌బంక్ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి భూమి పూజనిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాటాల్డుతూ నేటి తరానికి దొడ్డి కొమురయ్య గురించి తెలియచేసే అవసరం ఉందన్నారు. దొడ్డి కొమురయ్య చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మండల టిఆర్ఎస్ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు కనవేన శ్రీనివాస్, విగ్రహాకమిటీ చైర్మన్ పర్శ బక్కయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్షౌరవృత్తిలో కార్పోరేట్ సంస్థలు రావద్దు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



క్షౌరవృత్తిలోకి కార్పోరేట్ సంస్థలకు అనుమతి ఇవ్వద్దని శ్రీరామ నాయి బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షులు బండారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయి బ్రహ్మణ సంఘం అధ్వర్యంలో అందోళన నిర్వహించారు. ఈ సందర్బంగా వారు కార్పోరేట్ సంస్థలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అర్డీవో కార్యాలయంలో, హుజూరాబాద్ మున్సిపల్ కమిషనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ళుగా క్షౌరవృత్తిపై అధారపడి జీవిస్తున్న మాకు అన్యాయం చేయవద్దని అన్నారు. కార్పోరేట్ సంస్థలకు క్షౌరశాలలు ఏర్పాటు చేసుకునేందుకు చూస్తున్నారని వారికి అనుమతి ఇవ్వవద్దని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొత్తగట్టు చక్రపాణి, కోశాధికారి రాములు, సహాయ కార్యదర్శి సమ్మెట వెంకటయ్య, సంఘం సభ్యులు ఎర్రబొజు నారాయణ, జంపాల నారాయణ, శంకర్, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి మార్కెట్‌లో రైతులను నిలువు దోపిడి చేస్తున్న పత్తి వ్యాపారులు

## -- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పత్తి మార్కెట్‌లో రైతులను పత్తి వ్యాపారులు నిలువు దోపిడి చేస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి అన్నారు. జమ్మికుంట పత్తి వ్యవసాయ మార్కెట్‌ని బుధవారం సిపిఎం జమ్మికుంట జోన్ కమిటి ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... పత్తి వ్యాపారులు కుమ్మక్కై, ధరలలో వ్యత్యాసం పెడుతూ మార్కెట్‌లో పాడిన ధరకు, మిల్లుకు తీసుకొచ్చినకా ఒక క్వింటాల్ పత్తికి 100 నుండి 300 రూపాయల కోత విధిస్తున్నారని తెలిపారు. రోజుకు వందల మంది రైతుల నుండి లక్షల రూపాయలు వ్యాపారులు దోచుకుంటున్నారని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నోటికొచ్చిందే రేటు అనే విధంగా ఎలాంటి గ్రేడింగులు నిర్వహించకుండా ఇష్టానుసారంగా ధర నిర్ణయిస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యాపారుల సిండికేట్‌కు ఒక బడా వ్యాపారి సూత్రదారిగా, పాత్రదారిగా వెనుకుండి జోరుగా కొనసాగిస్తున్నాడని, ఇతనికి రాజకీయంగా ఆర్థికంగా బలపడి ఉండడం మూలంగా అధికారులు సైతం కన్నెత్తి చూడడం లేదని అన్నారు. ప్రతి ఏటా రైతుల కష్టార్జితంతో ఆరుకోట్ల రూపాయల ఆదాయం సమకూరుతున్న మార్కెట్‌లో రైతులకు సరైన సౌకర్యాలు లేవన్నారు. ఉదయం లేవగానే మార్కెట్‌కు వచ్చే రైతాంగానికి అల్పాహారం, భోజనం లాంటి సదుపాయాలు లేకపోవడం మార్కెట్‌లో ఉన్న క్యాంటీన్ కూడా తాళం వేసి ఉండడంతో రైతులు సుమారు రెండు కిలోమీటర్లు జమ్మికుంటకు దూరం వెళ్ళి ఆకలి తీర్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అన్ని హంగులు ఉన్న కనీస సౌకర్యాలు లేకపోవడం, లక్షల రూపాయలు వెచ్చించి మార్కెట్‌లో నిర్మించిన వేబ్రిడ్జీ కాంటా ఉపయోగించుకోకపోవడం మూలంగా రైతులు తమ ఉత్పత్తులను ప్రైవేటు వ్యాపారుల ఇండస్ట్రీలలో వేబ్రిడ్జీ కాంటా తూకం వేయాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. చార్జీలు వసూలు చేయడమే కాకుండా కాంటాలో సైతం తేడాలు ఉంటున్నాయన్నారు. తూనికలు కొలతల శాఖ వెంటనే స్పందించి ఆకస్మిక తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. సరైన సిబ్బంది లేక మార్కెట్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, సరిపడా ఉద్యోగులను నియమించాలని, దేశంలో వివిధ మార్కెట్‌లో ఉన్న పత్తి రేట్లను తెలుసుకునే విధంగా మార్కెట్‌లో డిజిటల్ డిస్‌ప్లేలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్ళగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటి సభ్యులు కొప్పుల శంకర్, చెల్పూర్ రాములు, బాస్ సంపత్ రావు, జక్కుల రమేష్, శ్రీకాంత్, మండల రైతు సంఘం అధ్యక్షులు కాయిత లింగారెడ్డి, నాయకులు కన్నం సదానందం, పుల్లూరి రామస్వామి, పోచయ్య, రావుల ఓదెలు, బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# భారత నూతన పార్లమెంట్‌కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:

భారత నూతన అత్యున్నత పార్లమెంట్‌కు డా.బిఆర్ అంబేద్కర్ పేరును నామకరణం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జమ్మికుంట మండల అధ్యక్షులు రాచపల్లి సాగర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. ఈనెల 28,29 రాష్ట్ర ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ గజ్జెల కాంతం ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగేటువంటి భారత రాజ్యాంగ రక్షణ మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని రాష్ట్రాల ప్రజా సంఘాల నాయకులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, ఆదివాసీ, రైతు సంఘ నాయకులు పాల్గొంటున్నారు కాబట్టి జమ్మికుంట ఉమ్మడి మండలాలలోని ప్రజా స్వామిక వాదులు, ప్రజా ప్రతినిధులు, అన్ని కులసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని టిఏవైఎస్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్‌జెఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ, జిల్లా ఉపాధ్యక్షులు పాడేటి వేణు, జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, రామంచ శ్యామ్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు మడిపల్లి చక్రపాణి, హుజురాబాద్ మండల అధ్యక్షులు గిన్నారపు ప్రవీణ్, మండల నాయకులు మొలుగూరి రాజేందర్, రామంచ రాకేష్, గంగారపు రమేష్, పుల్యాల సురేష్, గంగారపు ప్రదీప్, రాచపల్లి వంశీ, వాసాల సంతోషం, రాంశివ, శనిగరపు సుమన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యం ఉన్నవారికి పుష్కలంగా అవకాశాలు

## -- స్పేస్ డిపార్ట్‌మెంట్ మాజీ సైంటిస్ట్ శశి కుమార్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

సాంకేతిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉన్న యువతకు ప్రస్తుతం అనేక రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని స్పేస్ డిపార్ట్‌మెంట్ మాజీ సైంటిస్ట్ శశి కుమార్ తెలిపారు. జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న గెస్ట్ లెక్చర్ కార్యక్రమాల్లో భాగంగా శివ కుమార్ క్యాంపస్ టూ కార్పొరేట్ అంశంపై బుధవారం గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. విద్యార్థులు బహుళజాతి సంస్థల్లో, అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగం సాధించాలంటే కమ్యూనికేషన్ స్కిల్, టెక్నికల్ స్కిల్, లైఫ్ స్కిల్‌తో పాటు క్రమశిక్షణ ఉండాలని సూచించారు. పట్టుదల, దీక్ష సమయపాలన ఉంటే మనిషి సాధించలేనిది ఏది లేదన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకుని తల్లిదండ్రులు, కళాశాల పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జువ్వాజీ సాగర్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... దేశంలోని ఉత్తమ వ్యక్తుల ద్వారా అందే సారాంశాలను విద్యార్థులు ప్రామాణికంగా తీసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

**ఐసి డిజైన్ పై ఆన్‌లైన్‌లో గెస్ట్ లెక్చర్....**

సిఎంఓఎస్, ఐసి డిజైన్ చాలెంజెస్ అండ్ అపర్చునిటీస్ అను అంశంపై అనలాగ్ / మిక్సర్ – సిగ్నల్ అర్ అండ్ బి డైరెక్టర్ డాక్టర్ ఏజి. కృష్ణ కాంత్( అడ్జక్ట్ ప్రొఫెసర్, ఐఐటి, హైదరాబాద్ ) ఆన్‌లైన్‌లో గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. వీఎల్ఎస్ఐ, ఐసి డిజైన్, డిజైన్ మోడలింగ్, అండ్ ఛాలెంజెస్ అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీ ఉమాపతి, సీనియర్ అధ్యాపకులు రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.





# ఘనంగా కేతిరెడ్డి జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తమ్మనవేని అంజి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సల్ల శారద రవీందర్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో టిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ జావ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సంపత్, ఓదెలు, శంకర్, అనిల్, శ్రీనివాస్, రాజు, మహేష్, శ్రీను, గణేష్, రాజేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా మణి పటేల్

జమ్మికుంట, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు జర్నలిస్ట్ యూనియన్ కన్వీనర్‌గా సీనియర్ పాత్రికేయులు మణి పటేల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్ట్ యూనియన్ నిర్మాణ కమిటి అధ్యక్షులు రాష్ట్ర బాధ్యులు కొప్పుల బుచ్చి రాములు పటేల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్నూరు కాపు జర్నలిస్ట్ యూనియన్ అభివృద్ధికి మణి పటేల్ కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. మణి పటేల్ మాట్లాడుతూ... వారికి తనపై ఉన్న అపార నమ్మకంతో మున్నూరు కాపు జర్నలిస్ట్ యూనియన్ కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర బాధ్యులు కొప్పుల బుచ్చి రాములు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు జర్నలిస్ట్ యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎమ్మెల్యే రసమయిని అభినందించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్

శంకరపట్నం, ప్రభాత వార్త:

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలంలోని



దోనిపాముల, తిమ్మారెడ్డి గూడెం, జోగి గూడెం గ్రామాల ఇంచార్జీగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వ్యవహరించి ఆ గ్రామాల నుండి చండూర్ మండలంలోనే టిఆర్ఎస్ పార్టీకి అత్యధిక ఓట్లు 455 మెజార్టీ వచ్చినందుకు బుధవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అభినందించారు. అనంతరం నియోజకవర్గంలో పలు మండలాలలో అభివృద్ధి పనుల గురించి చర్చించారు.

# ఘనంగా కేడీఆర్ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఇఫ్కో మాజీ డైరెక్టర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి (కేడీఆర్) జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ మండలంలో బుధవారం



ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపిపి కేతిరెడ్డి వనిత, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో కేడీఆర్ మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు కరీంనగర్ నుంచి నుస్తులాపూరన వరకు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... తన జన్మదినానికి శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు భోజనం ఏర్పాటు చేశారు.

# మద్దుట్లలో ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో పోతని రాయమల్లు (47) అనే రైతు బుధవారం ఉదయం తన పంట పొలంలోని టేకు చెట్టు వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు ద్వారా తెలిసింది. రాయమల్లు ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతూ ఉండగా ఇటీవల వరి పంటకు తెగులు సోకి దిగుబడి తగ్గి పోవడంతో మనస్తాపంతో పాటుగా అనారోగ్య సమస్యలు కూడా తోడు కావడం వల్ల ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. మల్యాల పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉమ్మడి జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చ

సిరికొండ, ప్రభాతవార్త:

భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీతో కాంగ్రెస్ తెలంగాణ



రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్, ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు భరత్ చౌహన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకే ఆనంద్‌రావు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతిరాం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై చర్చించారు. ఇక్కడి పరిస్థితులను సాజిద్‌ఖాన్ వివరించారు. ఈమేరకు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారించడం జరుగుతుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

సిరికొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని యువసేన ఆధ్వర్యంలో ప్రారంభించిన గ్రంథాలయానికి పంచాయతీ కార్యదర్శి పసుల పురుషోత్తం తన కుమార్తె కృష్ణవేణి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం గ్రూప్-4 సంబంధించిన రూ.4వేల విలువ గల పుస్తకాలు గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్, ఆర్మీ అభ్యర్థులకు రన్నింగ్, లాంగ్ జంప్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

### -ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుమేర్ పాషా

బోథ్, ప్రభాతవార్త:

కానిస్టేబుల్, ఆర్మీ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న బోథ్ యువకుల కోసం



స్థానికంగా ఉన్న జూనియర్ కళాశాలలోని గ్రౌండ్‌లో రన్నింగ్ ట్రాక్, లాంగగ్ జంప్ ట్రాక్ ఏర్పాటు చేయాలని బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్‌కి ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుమేర్ పాషా, విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యర్థులకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లయితే భవిష్యత్‌లో ఉద్యోగాలు సాధించి మండలానికి గుర్తింపు తీసుకొస్తారని అందుకు గాను స్థానిక సర్పంచ్ సురేందర్ మైదానాన్ని సారవంతం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ రెండుప రోజుల్లో కావాల్సిన ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## 3బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ప్రభాతవార్త:

మండలానికి చెందిన గ్రంథాలయం డైరెక్టర్ రమణగౌడ్ సతీమణి జ్యోతి



ఇటీవలే మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మరుగుదొడ్లు నిర్మించాలి

బోథ్, ప్రభాతవార్త:

బోథ్ మండలంలోని సొనాల గ్రామంలో అంతర్ రాష్ట్ర రహదారి పక్కనే ఉన్న బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేశ్ బుధవారం పంచాయతీ కార్యదర్శి స్వామికి వినతి పత్రాన్ని అందజేశారు. మరుగుదొడ్లు లేక వచ్చిపోయే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని సొనాల గ్రామ పంచాయతీ పాలక మండలి నిర్ణయంత తీసుకొని మరుగు దొడ్లు నిర్మించాలని కోరారు.



## విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బోథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో లీగల్ అవగాహన క్యాంపు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి



బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్య సంరక్షణ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కోర్టులు న్యాయ పరిరక్షణకే కాకుండా గ్రామ ప్రజలతో సామాజిక మార్పు కోరకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్, ఆడెపు హరీష్, కుమ్మరి విజయ్, బోథ్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, స్థానిక సర్పంచ్ సురేందర్‌యాదవ్, డాక్టర్ శైలజా, హెడ్ మాస్టర్ బాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని మహిత స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ నూజత్ ఫర్వా, ఫీల్డ్ కో ఆర్డినేటర్ దిలీప్ అన్నారు. బుధవారం తలమడుగు మండలంలోని దహెగాం గ్రామంలో ఐసీడీఎస్ కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో మహిత స్వచ్ఛంద సంస్థ తరపున విలేజ్ లెవల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమ్యూనిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాలన్నారు. 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల బాల బాలికలను తప్పని సరిగా పాఠశాలలకు వెళ్లేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ ఆర్ నవీన్

# ఆదిలాబాద్ వార్త

## కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేయండి

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఈనెల 12వ తేదీన సాయంత్రం ఐదు



గంటలకు కాపు మహిళా సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మున్నూరు కాపు సంఘ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే జోగురామన్న చేతుల మీదుగా కార్తీక దీపోత్సవ పోస్టర్ క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈనెల 12న నిర్వహించే కార్తీక దీపంలో కాపు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సంఘ సభ్యులు అధ్యక్షులు కాళ్ల విఠల్, ప్రధాన కార్యదర్శి కళల శ్రీనివాస్, కోశాధికారి జైపాల్, ఫ్లోర్ లీడర్ బండరి సతీష్, సంద నర్సింగ్ పాల్గొన్నారు.

## తెలంగాణలో మాత్రమే మహిళా పేరుపై సంక్షేమ పథకాలు

### - ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే మహిళల పేర్ల మీద సంక్షేమ పథకాలు పేరు పొందుతున్నాయని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. బుధవారం మావల మండలంలోని వాఘాపూర్‌కు చెందిన అర్హత గల లబ్దిదారులను గుర్తించి ఐదుగురికి కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే జోగురామన్న క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మహిళలతో ఓటు బ్యాంకు రాజకీయ చేశారే తప్ప వారికి ఎలాంటి గుర్తింపునివ్వలేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మాత్రం మహిళాల పేరుమీద అందజేస్తూ వారి ఆత్మ గౌరవాన్ని రెట్టింపు చేసిందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ ఎవన్, సర్పంచ్ నారాయణ, టీఆర్ఎస్ నాయకులు నల్ల రాజేశ్వర్, చందాల రాజన్న, గోవర్ధన్, సుధీర్, విలాస్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కడుతున్న ఐబీ ప్రాంతంలోనే మాతా శిశు ఆసుపత్రిని నిర్మించాలి

## ఆమ్ ఆద్మీ పార్టీ

మంచిర్యాల, ప్రభాతవార్త :

18 కోట్లతో నూతనంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి ఒడ్డున నిర్మించిన మాతా శిశు హాస్పిటల్ ప్రజల సేవలకు మూడునాళ్ళ ముచ్చటగా మారిందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలోని నూతనంగా నిర్మించబోతున్న ఇంటగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు నల్లా నాగేంద్రప్రసాద్, నయీం పాషా మాట్లాడుతూ.. గత కొన్ని నెలల క్రితం 18 కోట్ల నిధులతో నిర్మించిన మాతా శిశు ఆసుపత్రి వరదల కారణంగా పూర్తిగా నీటిలో మునిగి నిరుపయోగంగా మారింది అన్నారు. నిర్మాణ వ్యయం 18 కోట్లతో అధునాతన పరికరాలు




పాడైపోయాయని, పనికిరాకుండా మారాయని అన్నారు. వర్షాకాలం వస్తే ఇదే సమస్య ఎదుర్కోవల్సి వస్తుందని కావున మొద్దు నిద్ర వీడి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలంలో నూతన మాతా శిశు ఆసుపత్రి నిర్మించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రికి ఎదురుగా మాతా శిశు ఆసుపత్రి ఉండడం ద్వారా శిశువులకు ఈఎన్టీ, ఆర్థోపెడిక్, ఇతరత్రా ఆరోగ్య సమస్యలు ఉంటే వెనువెంటనే జిల్లా ఆసుపత్రిలోకి తీసుకెళ్ళడానికి అను వుగా ఉంటుందని అదే విధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే గర్భిణీ స్త్రీలకు దూర భారం తగ్గి అన్ని విధాలుగా అందు బాటులో ఉంటుం దని కావున ఐబి ప్రాంతం లోనే మాతా శిశు ఆసుపత్రి నిర్మిం చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు నల్లా నాగేంద్రప్రసాద్, నయీం పాషా, చింతకింది తిరుపతి, కొంటు రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు మిడివెల్లి సతీష్, రంగు వంశీ, నల్ల సాయికుమార్, కళ్యాణ్, కిరణ్ పాల్గొన్నారు.

# హైవోల్టేజీతో ఎలక్ట్రికల్ వస్తువులు దగ్ధం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



స్థానిక భట్టీగల్లిలో మంగళ వారం రాత్రి హైవోల్టేజీ విద్యుత్ సరఫరా కావడంతో ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధమయ్యాయి. సుమారు 15 ఇండ్లలో 15 టీవీ లు, 12 ఫ్రిజ్జులు, ఇతర ఎలక్ట్రికల్ వస్తువులతో పాటు బల్బులు కాలి పోయాయి. ఒక్కో ఇంట్లో రూ.30 వేల వరకు నష్టం వాటిల్లిందని, మొత్తం 10 లక్షల వరకు నష్టం జరిగినట్లు పలువురు బాధితులు పేర్కొన్నారు. సంబంధితశాఖ అధికారులు తమకు నష్టపరిహారం అందించాలని బాధితులు బామ్ని రెడ్డి, బాలాజీ, విఘ్నేష్‌లు కోరుతున్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలను విస్తరిద్దాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను మరింత విస్తృతపర్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని వీహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జులవార్ వెంకటేష్ కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరాలయంలో హిత చింతక్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం పలువురి నుంచి సభ్యత్వాన్ని స్వీకరించారు. వీహెచ్‌పి సభ్యత్వ నమోదు ప్రక్రియను మరితం స్పీడ్ చేస్తామన్నారు. వీహెచ్‌పీ అందిస్తున్న సేవలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పెరుగు నవీన్, భజరంగ్‌దళ్ ప్రముఖ్ రాందాస్, కళ్యాణ్, గంగాధర్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించిన మంత్రి అల్లోల

బోథ్, ప్రభాతవార్త:

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం బోథ్ మండల కేంద్రంలోని టీఎస్ఆర్‌డబ్ల్యూఎస్‌లో సాంఘిక గురుకుల (బాలికల) పాఠశాలలు 8వ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీనలు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఉన్నత విద్యను కొనసాగించడానికి వీలుగా ప్రతి జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు పాఠ్యేతర అంశాలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలను నుంచి వచ్చిన విద్యార్థులకు గురుకుల విద్యాలయాల సంస్థ వారికి మంచి ప్రోత్సహమందిస్తూ చక్కటి శిక్షణ ఇప్పిస్తోందని వెల్లడించారు. బుధవారం నుంచి ఈనెల 12వరకు 8వ రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలను నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలకు చెందిన 1176 మంది బాలికలు పోటీలో పాల్గొంటుండగా, పోటీలు నిర్వహించేందుకు వ్యాయామ,ఇతర ఉపాధ్యాయులు హాజరవుతున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఎంపీపీతుల శ్రీనివాస్, జడ్పీటీసీ సంధ్యారాణి, ఆర్‌సీవో స్వరూప, ప్రిన్సిపాల్ స్వర్ణలత పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

## - ఎమ్మెల్యే జోగురామన్న

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** పురపాలక పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే జోగురామన్న అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులతో విస్తృత సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ప్రేమేందర్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ, ఈఈ ,డీఈలతో పాటు మున్సిపల్ కమిషనర్ శైలజ, ఇంజనీరింగ్ అధికారులు అరుణ్, తిరుపతి, యూనుస్ పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి బాలబాలికల సాఫ్ట్ బాల్ పోటీలు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి బాలబాలికల సాఫ్ట్ బాల్ పోటీలను సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనిల్ జాదవ్ ఎంపీపీ రాథోడ్ సజన్ ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ మండలాలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ మాట్లాడారు. బాలుర 16 మంది బాలికలు 16 మంది క్రీడాకారులు ఎంపిక చేసి నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూమారెడ్డి, తెలంగాణ 11వ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. మోహన్, పీఈటీ కవిత, బి గౌతమ్, నాగరాజ్, సీనియర్ క్రీడాకారులు మణిరాజ్,గణేష్, సాయి, ప్రణీత, పీటీ ప్రశాంత్ పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

# మంచిర్యాల వార్త



# 12న ప్రధాని మోది పర్యటనను అడ్డుకుంటాం

## – మోడి గోబ్యాక్ నినాదంతో ప్రజలు బహిష్కరించాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త :




ఈ నెల 12న ప్రధాని మోది రామగుండం పర్యటనను సిపిఐ పార్టీ ఏఐటిసి నాయకులు కార్యకర్తలు అడ్డుకుని తీరుతారని సీపీఐ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి రేగుంట చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 12న మోది గోబ్యాక్ నినాదంతో పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీఅదానీలకు అమ్మివేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మంచిర్యాల నుండి సీపీఐ, ఏఐటీసీ నాయకులు, కార్యకర్తలు పెద్దపల్లి జిల్లాకు తరలిరావాలని చంద్రశేఖర్ కోరారు. ఈ ప్రెస్‌మీట్‌లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్, జిల్లా సమితి సభ్యులు బి. లక్ష్మినారాయణ, ఆదేవు రాజమొగిలి, ఎల్తూరి శంకర్ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు, అక్కెపల్లి బాపు, పట్టణ కమిటీ సభ్యులు, బొంకూరి రాంచందర్, పులిపాక స్వామి, మహేందర్‌రెడ్డి, రత్నం రాజంలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి 18వ వార్డు కాంట్రాక్టర్ బస్తీ సమస్యలపై మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



బెల్లంపల్లి మున్సిపాలిటీలోని కాంట్రాక్టర్ బస్తీ బెల్లంపల్లి పట్టణంలోని పురాతన బస్తీ మరియు పట్టణ నడిబొడ్డున ఉన్న కమర్షియల్ వార్డు బస్తీ ప్రజలు అన్ని వార్డుల కంటే ఎక్కువ ట్యాక్సీలు కడుతూ బస్తీలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఎన్నో అవస్థలకు గురవుతున్నారు. వార్డు కౌన్సిలర్ గారికి బస్తీ సమస్యలపై ఎన్నిసార్లు చెప్పినా గాని పట్టించుకోవడం లేదు అని ఈ రోజు బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ గారిని కలిసి వినతిపత్రం అందజేసి మా వార్డును సందర్శించి మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొలిపాక శ్రీనివాస్ రాచర్ల సంతోష్‌కుమార్ మాజీ కౌన్సిలర్లు సిరికొండ కనకయ్య కన్నయ్య సింగ్ బస్తీవాసులు కొత్తపల్లి శ్రీధర్ అంతరగిరి రవి గర్రెపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సఖి ఆధ్వర్యంలో డెంటల్ క్యాంప్

మంచిర్యాల, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సఖి తరపున డెంటల్ క్యాంప్ హైటెక్ సిటీలోని అక్షర స్కూల్లో 300 మంది విద్యా ర్థులకు దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్ పాలకుర్తి గారు డాక్టర్ ప్రియాంక పాలకుర్తి అలాగే ముఖ్య అతిథిగా రీజియన్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఎంజిఎఫ్ ప్రెసిడెంట్ లయన్ కోయడ అన్నపూర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదగాని మౌనిక పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

# అర్హులందరికీ దళితబంధు అందజేస్తాం

**- రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్, ప్రభాతవార్త :

అర్హులైన ప్రతీ ఒక్కరికి దళితబంధు పథకం అందజేస్తామని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని 36వ వార్డు బుధవార్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంఘ భవనానికి సంబంధించి మొదటి అంతస్తుకు 12 లక్షల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. గాజులపేట్ వద్ద ఉన్న మాల స్మశానవాటికను అభివృద్ధి పరుస్తామని హామీనిచ్చారు. వార్డులో పురాతనమైన శివాలయానికి ప్రహరీగోడ, ధ్వజస్థంభం దేవాదాయశాఖ నిధులతో నిర్మించి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఈ సంవత్సరం 500 మందికి దళితబంధు పథకం అమలు చేస్తుందని, అర్హులందరికి దళితబంధు పథకాన్ని వర్తింపచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జి.ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ధర్మాజి రాజేందర్, జిల్లా అధికార తెరాసా ప్రతినిధి ముదుసు సత్యనారాయణ, పట్టణ తెరాసా యూత్ అధ్యక్షుడు అప్పాల వంశీ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు దేవర రాఘవేందర్, కత్తి సుధాకర్, మాల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# పట్టాలిచ్చి ప్లాట్లు ఇవ్వలేదు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



పట్టణంలోని సర్వేనంబర్ 118లో గత పదేళ్ల క్రితం తమకు పట్టాలిచ్చి ప్లాట్లు అప్పగించలేదని, వెంటనే హద్దులు వేసి ప్లాట్లు ఇవ్వాలని లబ్దిదారులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్డీవో లోకేశ్వర్‌రావుకు లబ్దిదారులు వినతిపత్రం అందజేశారు. ఉండేందుకు ఇళ్లు లేక అద్దె ఇండ్లలోకిరాయిలు ఉంటున్నామని, ప్రభుత్వం తమకు మంజూరుచేసిన ప్లాట్లను ఆఫీసర్లు వెంటనే చూయించాలన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లేనియెడల రెండురోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఇందులో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్‌బాబు, లబ్దిదారులు రాణి, కమల, గౌరీ, ముత్యం, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ బిల్లుల వసూళ్ల ఒత్తిడిని అరికట్టాలి

**- రజక సంఘం నాయకులు**

నిర్మల్, ప్రభాతవార్త :



250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లుల వసూళ్ల ఒత్తిడిలను తగ్గించాలని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చిన తర్వాతనే ఇతరులను బీసీ(ఎ)లోకి అనుమతించాలని డిమాండ్ చేస్తూ రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చందుల ఊశన్న, సుంకెట పోశెట్టిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకులకు 25 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేయగా, విద్యుత్ సంస్థ వారు బిల్లుల వసూళ్లకు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చిన తర్వాతనే మిగతా వారిని బిసి ఏలోకి అనుమతించాలని కోరారు. ఈ డబ్ల్యూఎస్ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లుగానే రజక సామాజిక వర్గానికి కూడా అదేవిధమైనటువంటి రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పోశెట్టి, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, గౌరవ అధ్యక్షుడు శంకర్, సభ్యులు రాజేశ్వర్, గజ్జారాం, తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ బలబాలికల ఎంపిక పోటీలను



మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో ఎన్టీఆర్ మినీస్టేడియాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు పోటీల్లో రాణించాలని అన్నారు. ఇందులో పేట సంఘం అధ్యక్షులు బుక్యా రమేష్, కార్యదర్శి భోజన్న, వ్యాయామ ఉపాధ్యాయులు అంబాజీ, భూమన్న, రమణరావు, సంజు, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పోశెట్టి, కార్యదర్శి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న దివ్యాంగ పిల్లల ఉపకరణాల గుర్తింపు శిబిరం

నిర్మల్, ప్రభాతవార్త :

సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో అలింకో సహకారంతో ప్రత్యేక అవసరాల దివ్యాంగ పిల్లల ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని మండల కేంద్రంలో నిర్వహించబడుతుందని ఎంఈవో కస్తూరి శంకర్ తెలిపారు. ఈ శిబిరం శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ మినీస్టేడియం నిర్మల్‌లో నిర్వహించబడుతుందని, 0-8 సంవత్సరాలు కలిగిన బడిఈడు పిల్లలు, పక్షవాతం, శారీరక వికలాంగత్వం, పోలియో, ప్రమాదవశాత్తు కాళ్లు చేతులు కోల్పోయిన, వినికిడి సమస్య పూర్తి అంధత్వం గల పిల్లలకు సంబంధించి అవసరమైన ఉపకరణాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. వికలాంగత్వం కనిపించేలా రెండు ఫోటోలు, ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్, సదరం సర్టిఫికెట్ లేని వారు సంబంధిత వైద్యాధికారి జారీచేసినటువంటి వికలాంగత్వ పత్రం, ఆహార భద్రత కార్డు లేదా ఆయా దృవీకరణపత్రం తీసుకురాగలరని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కె.దీపిక 9618935164, 9985347545 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ముథోల్, ప్రభాతవార్త :



రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్ అన్నారు. ముథోల్ మండల కేంద్రంలో నాయకులతోకలిసి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు విశేషంగా కృషిచేస్తుందని వెల్లడించారు. రైతులు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, సర్పంచ్ వెంటాపూర్ రాజేందర్, ఎంపీటీసీ సరళ శ్రీనివాస్‌గౌడ్, దేవోజి భూషన్, సీఈఓ సాయిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మాక్దుం ఖాలిద్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, సొసైటి డైరెక్టర్ల ధర్మపురి సుదర్శన్,గోపి పటేల్, ఏఈఓ ప్రవీణ్ వాగ్మరే, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోండి

**డీసీసీబి వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి**

లక్ష్మణచందా, ప్రభాతవార్త :



మండలంలోని తిరుపెల్లి గ్రామంలో బుధవారం రోజున ఉపాధి హామీ పనులను డీసీసీబి వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలందరూ ఉపాధిహామీ పనులకు వెళ్లాలని జాబ్ కార్డులు లేని వారు వాటిని అప్లై చేసుకోవాలని సూచించారు. న్యూ కంజర్, మల్లాపూర్ గ్రామాలలో ఉపాధిహామీ ప్లానింగన గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ అద్వల పద్మ, రమేష్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్‌లు రవి, ప్రభాకర్, ఎంపిటిసి గుజ్జారి గణేష్, లక్ష్మి రమేష్, ఎంపీడీఓ శేఖర్, ఏపీఓ ప్రణిత, ఈసీ, టీఏలు, ఎఫ్ఏలు, ఆయా గ్రామాల గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముథోల్ మండల గౌడ సంఘం కార్యవర్గం ఎన్నిక

ముథోల్, ప్రభాతవార్త :



ముథోల్ మండల సరస్వతి గౌడ సంఘం కార్యవర్గం ఎన్నికను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు గౌడ సంఘం సభ్యులు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా సత్తయ్య గౌడ్, అధ్యక్షులుగా ఎ. శ్రీనివాస్, గౌడ ఉపాధ్యక్షులుగా రాజగౌడ్, కార్తీక్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బి. రవికిరణ్‌గౌడ్, కోశాధికారిగా ఎ. మురళీగౌడ్, కార్యదర్శులుగా గణేష్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎ.అంజిగౌడ్, ప్రచార కార్యదర్శిగా చంద్రగౌడ్, ముఖ్య సలహాదారుడిగా దత్తత్రి గౌడ్, బాలరాజు గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పి. మహేందర్‌గౌడ్, జి. మురళీ గౌడ్, సాయిబాబా బాబాగౌడ్, ఎం. నారగౌడ్, జి.గణేష్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# త్రాగునీటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు

... జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

కెరమెరి, ప్రభాతవార్త :

ప్రజలకు త్రాగునీటి కొరకు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్‌లో కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు త్రాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని, పర్యాటక ప్రాంతం అయినందున పర్యాటకులకు ఎలాంటి అసౌర్యం కల్గకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూగర్భజల శాఖ అధికారులు పరిశీలించి మూడు బోర్లు వేసే విధంగా తగు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకం, సంరక్షణ అంశాలపై తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వం



చేపట్టిన రెండు పడకల గదుల ఇండ్ల పథకంలో భాగంగా జోడేఘాట్ ప్రాంతానికి 30 మంజూరు చేయడం జరిగిందని, వీటిలో 11 ఇండ్లు రూఫ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయ్యాయని, మిగతా వాటి నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేసే విధంగా గతు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జోడేఘాట్ శివారు సమీపంలో గల శివనూర్ గ్రామంలో కొలాములకు ఫ్రీ ఫ్యాబ్రికేషన్ కింద 13 ఇండ్లు మంజూరు కాగా ఒక ఇంటిని పైలెట్ ప్రాజెక్టు కింద పూర్తి చేయడం జరిగిందని, మిగితా వాటిని త్వరగా పూర్తిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జోడేఘాట్‌లోని ఆశ్రమ పాఠశాలలను సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన స్టాకు రిజిస్టర్‌లను పరిశీలించారు. వంటశాల, బియ్యం కూరగాయలు ఇతరాత్ర పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించే విధంగా చూడాలని పాఠశాల పరిసరాలు, తరగతి గదులు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిఈ నిరంజన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యప్రమాణాలు మెరుగుపర్చాలి

... విద్యార్థుల ఆరోగ్యం పట్ల దృష్టిసారించాలి
... అంగన్వాడీ కేంద్రాల నిర్వాహణ పకడ్బందీగా చేపట్టాలి
... జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

జైనూర్, ప్రభాతవార్త :







సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థుల విద్యప్రమాణాలు మెరుగుపర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. బుధవారం మండలంలోని భూసిమెట్ట గురుకుల పాఠశాల, ఆశపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మీకంగా సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా మండలంలోని భూసిమెట్ట గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టసారించాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. మండలం లోని ఆశపల్లి గ్రామ పంచాయతీలో పర్యటించి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిసుతన్న విద్యబోధనను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటిస్తు ప్రశ్నోత్తరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలు, బాలింతలు, కిషోరబాలికలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. గ్రామంలో ఉన్న నర్సరీను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమ్ర తిరుమల, వైద్యుడు నాగరగోజే అశోక్, కార్యదర్శి రవి, నాయకుడు ధరంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని బుధ వారం పట్టుకున్నట్లు టాక్స్ ఫోర్స్ సీఐ సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నుండి ప్రభుత్వ రాయితీ బియ్యం మహారాష్ట్రకు రవాణా చేస్తున్నారని తమకు అందిన పక్కా సమాచారంతో కాగజ్‌నగర్‌లోని బస్టాండ్ ఏరియాలో వాహనాలు ఆపి తనిఖీ చేయగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి హౌజింగ్‌బోర్డు కాల్‌టెక్స్‌కు చెందిన ఎస్‌కె అన్వర్‌కు చెందిన మినీ వ్యాన్ (ఎంహెచ్29జి0362)లో సుమారు 6.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడినట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో టాక్స్‌ఫోర్స్ ఎస్‌ఐ సందీప్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ తిరుపతయ్య, కానిస్టేబుల్ మధు, రమేష్, విజయ్, సంజీవ్ పాల్గొన్నారు.

# షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :





మహిళలు షీటీం సేవలను ఉపయోగించుకోవాలని ఏఆర్‌ఎస్‌ఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపులే రెసిడెన్సియల్ బాలికల హాస్టర్ విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్‌ఎస్‌ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని, షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాతు ఎస్‌ఐ సత్తార్, షీటీం కానిస్టేబుల్‌లు సునిత, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని జడ్పి చైర్మన్ నివాసంలో బ్రాహ్మణ సమాజ్ ఆధ్వర్యంలో వాసవి విద్యామందిర్ విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, అనూప్, శ్రీనివాస్, మనోజ్, బలవంత్, రవికుమార్, సతీష్, ప్రవీణ్, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

# శివమల్లన్న స్వామికి రుద్రాభిషేకం చేసిన ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి శివమల్లన్న స్వామికి రుద్రాభిషేకం చేశారు. ఈనెల 8వ తేదీ(మంగళవారం) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తనయుడు కోనేరు వంశీ మధులిక పెళ్లిరోజు, ఈనెల 9వ తేది (బుధవారం)రోజున ఎమ్మెల్యే మనమరాళ్లు నిత్య, నిధి పుట్టిన రోజును పురస్కరించుకుని వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో శివమల్లన్న స్వామికి రుద్రాభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా, ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త :



చూపు సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ఆసిఫాబాద్ ఎంపిపి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్‌కు చికిత్సలు అందించడం జరిగింది. బుధవారం ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామం నుండి ఉచిత కంటి ఆపరేషన్ కోసం ప్రజలను ఆదిలాబాద్‌లోని ఎల్‌విప్రసాద్ కంటి దవాఖానాకు పంపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తన తండ్రి లక్ష్మయ్య ఆశీస్సులతో ప్రతీ ఏడాది ఎంతో మందికి ఉచిత కంటి ఆపరేషన్‌లు చేపిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆపరేషన్ కోసం వెళ్లే ప్రజల కోసం జెండాఊపి వాహానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసి సంఘం నాయకులు ప్రవీణ్‌యాదవ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పత్తి దందా

**- పెట్టుబడుల పైసల కోసమే పత్తి విక్రయం - రూ.2 పైసల వడ్డీ కూడా వసూల్**
**- మద్ధతు ధర లభించిక నష్టపోతున్న రైతులు - క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువు**
**- ప్రారంభం కాని సీసీఐ - మాములుగా తీసుకుంటున్న అధికారులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన తెల్ల బంగారం కాస్త ఫర్టిలైజర్ల యాజమానులకు సిరుల పంటగా మారింది. మెట్టప్రాంతం కావడంతో రైతులు ఎక్కువగా పత్తి పంటను సాగు చేసి జీనం సాగిస్తుంటారు. కాగా గత మూడేళ్లుగా పత్తి పంటకు కాస్త మద్ధతు ధర లభించడంతో మరింతా పత్తి పంట సాగు పై రైతులు మొగ్గు చూపుతున్నారు. అధిక సంఖలో పత్తి పంటలు సాగు చేయగా ఆశించినంతగా అధిక దిగుబడులు వచ్చాయి. రైతులు పడ్డ శ్రమకు తగ్గ ఫలితం దిగుబడుల రూపంలో రావడంతో, రైతులు పడిన సంతోషాన్ని కొద్దిసేపు కూడా ఉండనివ్వకుండా ఫర్టిలైజర్ యాజమానులు పత్తిని తూకం వేసి తీసుకవెళ్లారు.ఎందుకంటే రైతులు పత్తి పంట సాగు చేసే సమయంలో పెట్టుబడులకు పైసలు లేక, ఫర్టిలైజర్ల యాజమానులు నుంచి ఎరువులు, రసాయన ఎరువులతో పాటు విత్తనాలను క్రెడిట్ ద్వారా పొందారు.పంట చేతికందే సమయంలోనే తామే పత్తిని కొనుగోలు చేసుకోని తాము ఇచ్చిన క్రెడిట్ డబ్బులు తీసుకుంటామని మొదటనే రైతుల నుంచి వాగ్ధానం తీసుకుంటారు.తప్పని పరిస్థితుల్లో రైతులు యాజమానులకే అమ్మక తప్పడం లేదు. ఇదే అదునుగా భావించిన యాజమానులు మార్కెట్ ధర కంటే తక్కువగా పత్తిని కొనుగోలు చేయడంతో పాటు పంట కాలం వరకు ఆగడంతో రూ.2 పైసల చొప్పున వడ్డీ వసూల్ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తక్కువ ధర కొనుగోలు చేయడమే కాకుండా వడ్డీ కూడా తీసుకోవడంతో రైతులు చాలా నష్టపోతున్నారు. కోనరావుపేట మండలంలో 7 వేల వరకు పత్తి పంట సాగు చేయగా, ఎకరాకు 8 క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు వచ్చింది. గతంలో సీసీఐ కొనుగోలు చేసే సమయంలో సుద్దాలలోని పత్తి మిల్లులో ఏర్పాటు చేయడంతో రైతులు ట్రాక్టర్ల సహాయంతో పత్తిని తరలించారు. ఇప్పటి వరకు సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో పల్లెల్లో ఫర్టిలైజర్ యాజమానులే ముందుగా కొనుగోలు ప్రారంభించారు. రైతుల మాత్రం పంటల సాగు సయయంలో దుక్కి దున్నేందుకు, కలుపు తీసేందుకు,పత్తిని ఏరేందుకు పెట్టిన పెట్టుబడులు చేసిన అప్పులు తీర్చకముందే యాజమానులు పత్తిని



తీసుకపోవడంతో రైతులు దిగులు పడుతున్నారు. బహిరంగా మార్కెట్‌లో పత్తి ధర క్వింటాళ్లుకు రూ.8700లు ఉండగా, ఫర్టిలైజర్‌లు క్వింటాళ్లుకు రూ.7,500 ల నుంచి రూ. 8 వేల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఇంకా మద్ధతు ధర పెరిగిన తర్వాత ఇస్తానని రైతులు చెప్పినప్పటికి వినకుండా తాము ఇచ్చిన రుణాలు వసూల్ చేసుకునే క్రమంలో రైతుల పై ఒత్తిడి తీసుకవచ్చి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగా క్వింటాళ్లుకు రూ.10 వేల పెరిగిన ఆవకాశం ఉండడంతో, రైతులు ఆదిశగా పత్తి నిల్వలు చేపడుతున్నారు. అయినప్పటికి ఫర్టిలైజర్లు వినకుండా పత్తిని తమకు ఇవ్వాల్సిందేనని పట్టుపడడంతో గత్యంతరం లేక పత్తిని వారికే విక్రయించకతప్పడం లేదు. ఎందుకంటే తిరిగి మళ్లీ పత్తి పంట సాగు చేసే సమయంలో రుణాలు ఇవ్వరనే ఆందోళనతో పత్తిని వారికే విక్రయిస్తున్నారు. ఇదంతా పల్లెల్లో గుట్టు చప్పుడు కాకుండా దందా సాగుతున్న అధికారులు మాత్రం చోద్యంచూస్తున్నారు. రైతుల సమస్యలు పరిష్కరిస్తామనే ప్రకటనలకే అధికారులు పరిమితమవుతున్నారని, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతోనే యాజమానులు ఇలా నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు చేపడుతున్నారు. ఇప్పటికైనా పత్తి కొనుగోళ్లు చేసేందుకు సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించి, రైతులకు మద్ధతు ధర లభించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలనీ మండల పత్తి రైతులు కోరుతున్నారు.

# ప్రధాని మోడీని కార్మిక క్షేత్రంలో అడుగు పెట్టనీయం

**- రామగుండంను రణరంగ క్షేత్రంగా మార్చైనా ప్రధాని పర్యటనను అడ్డుకుంటాం**
**- విలేకరుల సమావేశంలో జాతీయ సంఘాల నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 12న వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని రామగుండం కార్మిక క్షేత్రంలో అడుగు పెట్టనీయమని జాతీయ సంఘాల నాయకులు జనక్ ప్రసాద్, వాసిరెడ్డి సీతారామయ్య, తుమ్మల రాజారెడ్డి అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత సంవత్సరం క్రితమే ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉత్పత్తులను వర్చువల్ ద్వారా ప్రారంభించిన ప్రధాని మళ్లీ ఇప్పుడు ప్రత్యేక్షంగా ప్రారంభించి జాతికి అంకితం చేస్తామనడం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. ప్రధాని మోడీ ఆర్‌ఎఫ్‌సిఎల్‌ను ప్రారంభించేందుకు వస్తున్నారంటేనే దాన్ని కూడా ప్రైవేట్ పరం చేసి బడా పారిశ్రామిక వేత్తలకు అప్పజెప్పేందుకేనని తాము భావిస్తున్నట్లు తెలిపారు. దేశానికి వెన్నెముకలయిన రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను చేపడుతున్న కార్మిక, రైతు ద్రోహి మోడీ అని ఘాటుగా విమర్శించారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చడాన్ని కార్మిక వర్గానికి, రైతు వ్యతిరేక విధానాలతో రైతాంగానికి నష్టం జరిగే చర్యలను ప్రధాని మోడీ చేపడుతున్నారని అన్నారు. అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసి కార్మిక వ్యవస్థను నిర్వీర్యం



చేస్తున్నారని విమర్శించారు. ధరలను పెంచుతూ పేద, మధ్య తరగతి ప్రజలను దోస్తూ ప్రైవేటీకరణ పేరు సంపన్నులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా గుజరాత్‌కు చెందిన వారికి కాంట్రాక్టులు ఇప్పించి బీహార్ నుం కార్మికులను నియమించుకున్నారని అన్నారు. ఇంత చేసి ఏ మొహం పెట్టుకొని ఆర్‌ఎఫ్‌సిఎల్‌ను ప్రారంభిస్తాం, జాతికి అంకితం చేస్తామని వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్ని బలగాలను ఏర్పాటు చేసుకున్న సరే రామగుండంను రణరంగ క్షేత్రంగా మార్చైనా ప్రధాని రామగుండం పర్యటనను అడ్డుకొని తీరుతామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మెండే శ్రీనివాస్, ధర్మపురి, నర్సింహారెడ్డి, సదానందం, గడ్డం క్రిష్ణ, ఎఐటియుసి నాయకులు ఆరెల్లి పోశం తదితరులున్నారు.

## వార్త కథనానికి స్పందన

# గోదావరమ్మ గోడు కథనంపై విచారణకు ఆదేశం

**- డొల్లతనం బయటపడేనా.?**
**- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, పిసిబికి ఫిర్యాదు చేస్తాం.. ఇనుముల సతీష్**

**రామగిరి, నవంబర్09, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ఉన్న సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏఎల్పి, ఓసిపి2 గన్నుల్లోని (మైనింగ్‌లోని) బ్లాసింగ్‌కు ఉపయోగిచే పదార్థాలు, బొగ్గు చూరా, భారీ యంత్రాలకు నిత్యం వినియోగించే ఆయిల్, గ్రీస్ తదితర కెమికల్స్ పదార్థాలతో కలుషితమైన నీరు (మురుగు నీరు) సమీపంలో ఉన్న బొక్కల వాగులోని స్వఛ్చమైన నీరులో కలుస్తోంది. దీంతో ఈ నీరు భారతదేశంలో ఉన్ననదుల్లో అతి పోడవైన నదుల్లో రెండో నదిగా మన గోదావరి నది పేరుగాయించిన నదిలో కలవడంతో మానవులతో పాటు, జీవరాశులకు, పచ్చని చెట్ల ఎదుగుదలకు పొంచి ఉన్నది పెను ప్రమాదమని గత సోమవారం వార్త దిన పత్రికలో ప్రముఖంగా ప్రచురించడం జరిగింది. దీనిపై ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి బుధవారం స్పందించారు. దీనిపై విచారణ కమీటీని వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

**డొల్లతనం బయటపడేనా.?** సింగరేణి అధికారుల నిర్లక్ష్యంగా గత కొని నెలలకుపైగా కలుషిత నీరంతా గనులకు సమీపంతో ఉన్న బొక్కలవాగు ప్రవాహంలో కలుస్తోంది. గనుల్లోంచి తోడి బయట నదుల్లో, కాల్వల్లో, వాగుల్లో కలుపుతున్న నీరును ముందుగా ఓ ఫిల్టర్ బెడ్‌లో స్టోర్ చేసి, లేకా తదితర శుద్ధికరణలో శుద్ధిచేసి మాత్రమే కలుపాల్సి ఉంటుంది. అయితే కూత వేటు దూరం గోదావరిఖనిలో ఉన్న పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్పందించక పోవడం వెనుక ఉన్న అంతర్యమేంటో.. అర్థం కావడం లేదు. దీనిపై ఈ విచారణ కమీటి, పోల్యూషన్ బోర్డు సభ్యులు, ఏ చర్యలు తీసుకుంటారో, పలువురు




చేస్తున్న పరిశోధనల్లో ఏం తెలనున్నందో, ఈ కలుషిత నీరుతో మానవులతో పాటు, జీవరాశులకు, పచ్చని చెట్లకు ఎవరికి ఎంత ప్రమాదమో మరో కథనం ద్వారా బయటకు తీసుకచ్చే ప్రయత్నం చేద్దాం.

**విచారణ ఆదేశంకు స్వాగతిస్తున్నాం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్,పిసిబికి ఫిర్యాదు చేస్తాం..ఇనుముల సతీష్**



వార్త దినపత్రికలో సోమవారం వచ్చిన గోదావరమ్మ గోడు కథనంకు స్పందించిన సింగరేణి ఆర్జీ3 ఏరియా ఎస్ఓటూ జీయం విచారణకు అదేశించడం స్వాగతిస్తున్నాం, నెలనెల లక్షల్లో జీతం తీసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై విచారించి చర్యలు తీసుకోవాలి, అదే విధంగా నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మంథని పట్టణంలోని మురుగునీరు కుడా బొక్కల వాగులో కలువకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రేస్ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ డిమాండ్ చేశారు. అదే విధంగా దీనిపై త్వరలో పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో పాటు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ బొక్కల వాగులో సింగరేణి కలుషిత నీరు కలవడం వల్ల రామగిరి నుంచి మంథని మీదుగా బొక్కల వాగు వేంట ఉన్న గ్రామాల్లోని మానవులతో పాటు, జీవరాశులకు, పచ్చని చెట్లకు ప్రమాదమని ఈ నిర్లక్ష్యంను బయటకు తీసుకచ్చిన వార్త పత్రికకు ధన్యవాదాలను ఇనుముల సతీష్ తెలిపారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పిజి ఎఐజి అనిల్ కుమార్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 12న భారత ప్రధాని నరేంద్ర మోడీ జిల్లా పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను బుధవారం ఎస్‌పిజి ఎఐజి అనిల్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, డిసిపి సిహెచ్.రూపేష్‌లతో కలిసి ఎన్టీపీసీ స్టేడియంలోని హెలిప్యాడ్, సభ ఏర్పాట్లను, రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ యూనిట్‌ను పరిశీలించారు. అనంతరం ఎన్టీపీసీ మిలినీయం హాల్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సిఎల్,పోలీసు, బిఎస్ఎన్ఎల్ అధికారులతో శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎఫ్‌సిఎల్, ఎన్టీపీసీ, జిల్లా అధికారులు, తహశీల్దార్, ఇతర అధికారులున్నారు.

# ఓటరు జాబితలో అభ్యంతరములు తెలపాలి

**రాష్ట్ర సహకార శాఖ అడిషినల్ రిజిస్ట్రర్ సెస్ ఎన్నికల అథారిటి సుమ్రిత**




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల జిల్లా ప్రాథమిన సభ్యులు ఓటరు జాబితలోని ఓటరు జాబితలో అభ్యంతరములు తెలియాజేసి అవకాశం ఉందని రాష్ట్ర సహకార శాఖ అడిషినల్ రిజిస్ట్రర్ సెస్ ఎన్నికల అథారిటి సుమ్రిత అన్నారు.బుధవారం సెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల అథారిటి అధికారి మాట్లడుతూ తాత్కలిక ఓటరు జాబితను గ్రామపంచాయిలో తేది 10నుండి 16వరకు అందుబాటులో ఉంచబడుతుందని తెలిపారు.ఎలాంటి అభ్యంతరాలు ఉన్న కార్యాలయంలో తెలియాజేయాలని అన్నారు.01.11.2021 నాటి సభ్యత్వం పొంది ఉండి అభ్యంతరాలు,సవరణలు ఉన్నట్లుయితే తగు అధారములతో సమర్పించాలని అన్నారు.అందుబాటులో లేని సభ్యుల జాబితను నిర్ధాంచుకొవాలని అన్నారు.

# డిసెంబర్ 8 వరకు ఓటరు జాబితాలో ఓటరుగా నమోదుకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నూత ఓటరు నమోదు కోసం డిసెంబర్ 8 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ముసాయిదా ఓటరు 2023 జాబితాను విడుదల చేశారు. ఓటరు నమోదుకు నవంబర్ 26, 27 తేదీలలో డిసెంబర్ 10, 11 తేదీలలో ప్రతీ పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. గతంలో ఓటర్ల నమోదుకు జవని 1వ తేదీని ప్రామాణికంగా తీసుకోవడం జరిగిందని, కానీ ఈసంవత్సరం నుంచి జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1వ తేదీలను ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతీ ఒక్కరూ కూడా ఓటరు జాబితాలో వారి పేరు నమోదు చేసుకోవచ్చని అంటే, ఆ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న వారు కూడా ముందస్తుగా ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు చేయించుకోవడానికి ముందస్తు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కలదని తెలిపారు. దరఖాస్తు ఆన్‌లౌన్ విధానం ద్వారా, లేదా ఆఫ్ లైన్ విధానం లేదా, పోర్టల్, ఓటర్ హెల్ప్‌లైన్ ముబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన అందరూ తప్పనిసరిగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# వేలానికి అంగారిక ప్లాట్లు సిద్ధం చేయాలి

**- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో అంగారిక టౌన్ షిప్ ద్వారా ఓపెన్ ప్లాట్లను ఈనెల 12వ తేది వరకు వేలానికి సిద్ధం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. అంగారిక టౌన్ షిప్ స్థలాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగారిక టౌన్ షిప్ ద్వారా 656 ప్లాట్లకు నిర్వహించనున్న ప్రత్యక్ష వేలం ద్వారా నివాస స్థలాలకు చదరపు గజానికి రూ. 6వేలు, వాణిజ్య స్థలానికి రూ. 8 వేల చొప్పున వేలం ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా స్థలాన్ని పరిశీలించుకునే అవకాశం ఉన్నందున వేలాన్ని నిర్వహించే స్థలాన్ని లెవలింగ్ చేసి ప్లాటింగ్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, తహశీల్దార్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.